

ఉష్ణోగ్రత (అంచనా)

29-5-2025	గరిష్టం	కనిష్టం
గుంటూరు	33	27
తెనాలి	34	27
నరసరావుపేట	33	27
బాపట్ల	33	27
రెంటచింతల	33	26
చీరాల	33	27

మహానాడులో మన నేతలు



మహానాడు వేదికపై ప్రభుత్వ చీఫ్‌విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులుతో ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, మక్కెన



మహానాడులో నియోజకవర్గ నేతలతో ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు



మహానాడులో నియోజకవర్గ నేతలతో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



మహానాడు వేదికపై సీఎం చంద్రబాబుతో ఎమ్మెల్యే అరవిందబాబు



పార్టీ ఆవిర్భవించి 43 సంవత్సరాలైన సందర్భంగా 43 లక్షల రూపాయల చెక్కును విరాళంగా సీఎం చంద్రబాబుకు అందజేస్తున్న పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

మద్దతు.. మమ

విత్తనాలు, నారు వ్యయం తడిసిమోపెడవుతోంది. ఎరువులు.. పురుగు మందుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. కూలి ఖర్చులు గణనీయంగా పెరిగాయి. డీజిల్ ధర తగ్గనంటోంది. ఈ ధరా భారంతో రైతుల సాగు వ్యయం ఏటికేడు పెరిగిపోతోంది. అయితే ధరలు.. వ్యయం పెరిగే స్థాయిలో మద్దతు ధర పెరగక పోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఈ సారైనా మద్దతు ధర సాగు వ్యయానికి అనుగుణంగా ఉంటుందని ఆశించిన రైతులను నిరాశపరిచింది. కేంద్ర ప్రభుత్వం బుధవారం వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధరను ఖరారు చేసింది. అయితే గిట్టుబాటు ధర మాట ఎలా ఉన్నా మద్దతు ధర సాగు వ్యయం ఆధారంగా పెరుగుతుందని ఆశపడిన రైతులకు నిరాశే మిగిలింది. మొక్కు బడిగా మద్దతు ధరను పెంచిందని రైతుల్లో ఆగ్రహం వెల్లువెత్తు తోంది. స్వామినాథన్ సిఫార్సులు అమలు చేయకుండా పాలకులు మోసగిస్తున్నారని రైతులు ఆందోళన చెందుతున్నారు.







- ధాన్యం క్వింటాకి రూ.69 పెంపు
- సాగుకు, వ్యయానికి పొంతన లేని ధర
- మొక్కుబడిగా పెంచడంపై రైతుల్లో అసంతృప్తి
- కందులకు రూ.550, పత్తికి రూ.589 పెంపుపై హర్షం

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)
సాగుకు.. వ్యయానికి.. ప్రభుత్వం ఇస్తున్న మద్దతు ధరకు ఏ మాత్రం పొంతన లేదు. ధరలు పెరిగిన స్థాయిలో కేంద్ర ప్రభుత్వం ధాన్యానికి మద్దతు ధర పెంచకపోవడంపై రైతుల నుంచి తీవ్ర అసంతృప్తి (మిగతా 4వ పేజీలో)



పాలపాడు రోడ్డులో నిర్మించిన పొలం చెరువు

నీటి కుంట.. ఉపాధికి తంటా

- మొక్కుబడిగా పొలం చెరువుల నిర్మాణం
- లక్ష్యం 12,000.. నిర్మించింది 1,513
- రైతులను చైతన్య పరచడంలో అధికారుల విఫలం

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)
భూగర్భ జలాల పరిరక్షణకు ప్రభుత్వం నడుం కట్టింది. విస్తృతంగా పొలం చెరువులు (నీటి కుంటలు) నిర్మించాలని సంకల్పించింది. ఈ మేరకు జిల్లాల వారీగా లక్ష్యాలను నిర్దేశించింది. ఈ నెలాఖరుకు కుంటల పూర్తి చేయాలని ఉత్తర్వులు జారీ చేసింది. అయితే రైతులకు అవగాహన కల్పించి పొలం చెరువుల నిర్మాణంలో జిల్లాల యంత్రాంగం చతికిలపడింది. రుతుపవనాల ప్రభావంతో ప్రస్తుతం వర్షాలు కురుస్తుండటంతో నీటి కుంటల నిర్మాణం ముందుకు సాగే పరిస్థితులు కానరావడంలేదు. గతంలో టీడీపీ ప్రభుత్వ హయాంలో నీటి కుంటలను పొలాల్లో పెద్ద ఎత్తున చేపట్టారు గత ఐదేళ్ల ఈ పనులను వైసీపీ ప్రభుత్వం నిలిపివేసింది. కూటమి ప్రభుత్వం రాగానే కుంటల నిర్మాణం చేపట్టాలని తిరిగి నిర్ణయించింది. వాటిని మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపడితే, గ్రామాల్లోని (మిగతా 4వ పేజీలో)

కదిలేదే లేదు



- ఏడీ పోస్టు కోసం 'పూనం' ఉత్తర్వులు రద్దు చేయించిన ఏవో
- గుంటూరు పోస్టు కోసం ఆరోపణలు ఉన్న అధికారి పాట్లు
- వైసీపీ నేపథ్యం ఉన్న వారికి సిఫార్సు లేఖలు
- వ్యవసాయ శాఖ బదిలీల్లో అంతా గందరగోళం

గుంటూరు సిటీ, మే 28 (ఆంధ్రజ్యోతి): సాధారణంగా ఓ ఉద్యోగి ఒకే చోట ఎక్కువకాలం విధుల్లో ఉండ డానికి నిబంధనలు ఒప్పుకోవు. వ్యవసాయ శాఖలో మాత్రం ఆ సంప్రదాయం ఉన్నట్లు కనిపించడం లేదు. ఉమ్మడి గుంటూరు జిల్లా పరిధిలోని ముఖ్య కార్యాలయాల్లో సుమారు 30 మంది అధికారులు పదిహేడేళ్ల నుంచి ఓడీ (ఆన్ డ్యూటీ)లో పని చేస్తూ ఉన్నారు. అది కూడా ఉన్నత అధికారుల ఎరుకలో జరుగుతూ ఉండటం ఆశ్చర్యం కలిగిస్తుంది. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా వ్యవసాయశాఖలో అన్ని ముఖ్య విషయాలను ఓడీపై ఉన్న అధికా రులే చక్క పెడుతూ ఉండటం వివా దాస్పదమవుతున్నది. బదిలీపై ప్రభుత్వం నిషేధం ఎత్తి వేసిన తర్వాత ప్రధాన కార్యాల యాల్లో పాతుకు పోయి అవినీతి, అక్రమా లకు ఊతంగా ఉన్న కొందరు అధికా రుల వ్యవహారం వ్యవసాయ శాఖలో చర్చనీయాంశమైంది. చాలామంది మహిళా అధికారులు సుమారు దశాబ్దం నుంచి వేర్వేరు ప్రాంతాల్లో పనిచేస్తున్నారు. వారికి కూడా పోస్టింగ్‌లు దక్కకుండా ఓడీపై కొనసాగుతున్న అధికారుల మాఫియా అడ్డుపడుతున్నారన్న ఆరోపణలు న్నాయి. గత ప్రభుత్వం టీడీపీకి అనుకూలంగా ఉండే అధికారులను జిల్లా కేంద్రం నుంచి సుదూర ప్రాంతాలకు బదిలీ చేసింది. ఇప్పుడు ఆ అధికారులు జిల్లా కేంద్రం దగరకు రావడానికి కూడా ఓడీ అధికారుల బృందం అడ్డుపుల్లలు వేస్తుంది.



సామాన్యులు కాదు..

గత ప్రభుత్వంలో వ్యవసాయశాఖలోని కొందరు అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరించారు. ఇదే సమయంలో ఉమ్మడి గుంటూరు జిల్లాలోని ఓ ఏవో చేసిన సాహసకార్యంపై చర్చ జరుగుతున్నది. ఆ మండల వ్యవసాయ అధికారి ఏడీఏగా కొనసాగేందుకు ఏకంగా అప్పటి వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి పూనం మాలకొండయ్య ఉత్తర్వులను రద్దు చేయించారు. అక్కడికి (మిగతా 4వ పేజీలో)

టిక్కెట్ల బుకింగ్‌లో.. ఇక్కట్లు

- ఐఆర్‌సీటీసీ పోర్టల్, యాప్ తరచూ క్రాష్
- టిక్కెట్ల బుకింగ్‌కు సాంకేతికంగా సమస్యలు
- ప్రయాణికుల దోపిడీకి ఇతర యాప్‌లకు మేలు

గుంటూరు, మే 28 (ఆంధ్రజ్యోతి): ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్(ఐఆర్‌సీటీసీ) వెబ్‌పోర్టల్, మొబైల్ యాప్ ఇటీవల తరచుగా క్రాష్ అవుతున్నది. ఒక పట్టాన యూజర్లను లాగిన్ కానీయడం లేదు. ఒకవేళ లాగిన అయినా టిక్కెట్ల బుకింగ్ చేసేందుకు సాంకేతిక సమస్యలను సృష్టిస్తున్నది. జనరల్ టిక్కెట్ల బుకింగ్‌కే ఇలాంటి పరిస్థితి కొనసాగుతుండగా తత్కాల్ టిక్కెట్ల బుకింగ్ సమయంలో చుక్కలు చూపిస్తున్నది. గతంలో ఎప్పుడూ ఇలాంటి సమస్య లేదని యూజర్లు వాపోతున్నారు. ప్రధానంగా మీ ఇంటర్నెట్ కనెక్టివిటీని చెక్ చేసుకోమంటూ ఎర్రర్ సందేశం వస్తున్నది. మొబైల్ ఇంటర్నెట్, వైఫై, బ్రాడ్ బ్యాండ్ సేవలు బాగానే ఉన్నప్పటికీ ఇదే సమస్య ఉత్పన్నం అవుతున్నది.

గత్యంతరం లేక వేరే యాప్‌ల ద్వారా బుకింగ్‌లు

ఐఆర్‌సీటీసీ యాప్/వెబ్ పోర్టల్ రైల్వే టిక్కెట్ల బుకింగ్‌కు మొరాయిస్తుండటంతో యూజర్లు గత్యంతరం లేక వేరే యాప్‌ల ద్వారా అదనపు సర్వీసు చార్జీలు చెల్లించి టిక్కెట్లు బుకింగ్ చేసుకోవాల్సి వస్తోంది. ఇదే సమయంలో టిక్కెట్ చార్జీపై అదనంగా రూ.50 చెల్లిస్తే ఒకవేళ క్యాన్సిలేషన్ చేసుకున్నా ఫుల్ రీఫండ్ చేస్తామంటూ వల విసురుతున్నాయి. అదే ఏసీ టిక్కెట్లకు త్రీటైర్ అయితే రూ.127, సెకండ్ ఏసీ అయితే సెకండ్ ఏసీకి రూ.177, ఫస్టు ఏసీకి రూ.295 చెల్లిస్తే త్రీటైర్ టిక్కెట్ క్యాన్సిల్ చేసుకున్నా పూర్తి రీఫండ్ చేస్తామంటున్నాయి. ఈ విధంగా ప్రయాణికులను దోపిడీ చేసేందుకు ఐఆర్‌సీటీసీ సంస్థ ఇతర యాప్‌లకు మేలు చేకూరుస్తున్నది అనే విమర్శలు వినిపిస్తున్నాయి.

మహానాడులో నేతల విరాళాలు



గుంటూరు, మే 28 (ఆంధ్రజ్యోతి): కడప లో జరుగుతున్న తెలుగుదేశం పార్టీ మహానాడులో ఉమ్మడి గుంటూరు జిల్లాకు చెందిన ప్రజా ప్రతి నిధులు, నేతలు భూరి విరాళాలు ప్రకటించారు. బుధవా రం రెండో రోజు సభావేదిక వద్దే వారు విరాళాలను అధినేత చంద్రబాబుకు అంద జేశారు. గుంటూరుకు చెందిన భాష్యం రామకృష్ణ రూ.కోటి, చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లా రావు రూ.25 లక్షలు, టీడీపీ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే రూ.25 లక్షలు, బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ రూ.10 లక్షలు, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ రూ.10 లక్షలు, ఏపీఐడీసీ ఛైర్మన్ డేగల ప్రభాకర్ రూ.10 లక్షలు చొప్పున విరాళాలు అందజేశారు.

నేడు స్కూల్ అసిస్టెంట్లకు కౌన్సెలింగ్

గుంటూరు(విద్య), మే 28 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి గుంటూరు జిల్లాలోని జిల్లా పరిషత్, మండల పరిషత్ పాఠశాలల్లో స్కూల్ అసిస్టెంట్లుగా పనిచేస్తున్న వారికి గురువారం గ్రేడ్ 2 హెచ్ఎంలుగా ఉదోగోన్నతులు కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు డీఈవో రేణుక బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సర్టిఫికెట్లు పరిశీలన పూర్తి చేసుకున్న వారు కలెక్టర్ బంగ్లా రోడ్డులోని భారతీయ విద్యా భవన్‌లో జరిగే కౌన్సెలింగ్‌కు హాజరు కావాలని సూచించారు. జిల్లాలోని ఎంఈవోలు డిప్యూటీఈవోలు అర్హులైన స్కూల్ అసిస్టెంట్లను ఉద్యోగోన్నతుల కోసం ప్రోత్సహించాలని డీఈవో సూచించారు.

కోవర్టులపై కన్నెర్ర

- మహానాడు వేదికగా చంద్రబాబు హెచ్చరిక
- ప్రత్యర్థులతో చేతులు కలిపితే వదిలిపెట్టమని ఆగ్రహం
- 'కూటమిలోకి కోవర్టులు' కథనంతో కలకలం



గుంటూరు, మే 28 (ఆంధ్రజ్యోతి): మాచర్ల నియోజకవర్గంలో జరిగిన జంట హత్యలతో రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ వర్గాలు ఉలిక్కిపడ్డాయి. హత్యకు గురైన వారే కాకుండా హత్య చేసిన వారు కూడా టీడీపీ వారేనని తొలుత పల్నాడు పోలీసు అధికారులు ప్రచారం చేయడంతో టీడీపీలో ఇటువంటి పరిణామాలు ఏమిటని పార్టీ అధిష్ఠానం నివ్వెరపోయింది. అయితే ఆ తర్వాత హత్య చేసిన వారు ఇటీవలే టీడీపీలో చేరిన వారని, వారిని ప్రోత్సహించి వైసీపీ మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి సోదరులే హత్యలు చేయించారని వెల్లడైంది. దీంతో ఆ సోదరులిద్దరిపై కూడా కేసు నమోదు చేశారు. దీంతో టీడీపీ ముఖ్య నేతల్లో అంతర్మథనం మొదలైంది. వైసీపీ కోవర్టులు నేరుగా అవకాశం దొరికితే టీడీపీలో చేరుతున్నారు. లేదంటే జనసేన, బీజేపీ ముసుగులో కూటమి గొడుగు కిందకు చొరబడుతున్నారు. దూరంగా ఉండే శత్రువు పట్ల అప్రమత్తతగా ఉండగలం కానీ పక్కనే మిత్రుల రూపంలో ఉండే శత్రువు నుంచి ఎలా కాపాడుకోగలమని అసలు సిసలైన నేతలు, కార్యకర్తలు వాపోతున్నారు. ఏ నిమిషాన ఎటువంటి విపత్తు కోవర్టుల నుంచి పొంచి వస్తుందోనని భయపడుతున్నారు. ఈ పరిస్థితిపై రెండు రోజుల క్రితం టీడీపీలోకి (మిగతా 4వ పేజీలో)



ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న జేసీ సూరజ్

ఎన్టీఆర్ సంస్కరణలు స్ఫూర్తిదాయకం

- జయంతి వేడుకల్లో జేసీ సూరజ్‌గనోరే

నరసరావుపేట, మే 28 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్ చేసిన సంస్కరణలు స్ఫూర్తి దాయకమని జేసీ సూరజ్‌గనోరే కొనియాడారు. మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు జయంతి వేడుకలను బుధవారం కలెక్టరేట్‌లో నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం జేసీ ప్రసంగించారు. మండల వ్యవస్థను ప్రవేశపెట్టి ప్రభుత్వ సేవలను ప్రజలకు చేరువ చేశారన్నారు. వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులకు ఎన్టీఆర్ తొలిగా పింఛన్ పథకాన్ని అమలు చేశారన్నారు. పేదల కడుపు నింపేందుకు కిలో రూ2లకు బియ్యం పథకం ప్రవేశ పెట్టారన్నారు. కార్యక్రమంలో డీఆర్వో మురళి, ఏపీఎంఐపీ అధికారి ఆంజనేయులు, డిప్యూటీ కలెక్టర్ కుమార్, ఆర్డీవో మధులత పాల్గొన్నారు.

మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ : ఎస్పీ శ్రీనివాసరావు



ఎన్టీఆర్ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న ఎస్పీ కంచి శ్రీనివాసరావు

తెలుగు వారి ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ నందమూరి తారకరామారావు అని ఎస్పీ కంచి శ్రీనివాసరావు కొనియాడారు. ఎస్పీ కార్యాలయంలో బుధవారం ఎన్టీఆర్ జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ఏఎస్పీ జేవీ సంతోష్, ఏఆర్ ఆర్ఐ ఎల్ గోపీనాథ్, సీఐలు శరత్‌బాబు, ఆదిశేషు తదితరులు పాల్గొన్నారు.

పండ్లతోటలకు సబ్సిడీ

ఉపాధి హామీలో 18 రకాల పండ్లతోటలకు ప్రోత్సాహం



రైతులకు అవగాహన కల్పిస్తున్న శిరీష

మాచర్ల రూరల్, మే 28 (ఆంధ్రజ్యోతి): ఉపాధి హామీలో 18 రకాల పండ్లతోటలకు 100శాతం సబ్సిడీ ఇస్తున్నట్లు జిల్లా ప్లాంటేషన్ మేనేజర్ శిరీష తెలిపారు. బుధవారం మండలంలోని తాళ్లపల్లి, ఏకోనాంపేట గ్రామాల్లో రైతులకు పండ్ల తోటల సాగుపై అవగాహన కల్పించారు. సన్న, చిన్న కారు రైతులకు ప్రభుత్వం సదావకాశం కల్పించిందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో నాగ శ్రీనివాస్, జేఈ గోపి, టెక్నికల్ అసిస్టెంట్లు వెంకయ్య, కిశోర్, తదితరులు పాల్గొన్నారు.

ఏపీకి ఆక్సిజన్ ఇచ్చిన చంద్రబాబు

◆ కడప మహానాడులో కేంద్రమంత్రి పెమ్మసాని



గుంటూరు, మే 28(ఆంధ్రజ్యోతి): స్థిత ప్రజ్ఞతతో సీఎం చంద్రబాబు తీసుకున్న ఒక నిర్ణయం వల్ల, వెంటిలేటర్ మీద ఉన్న ఆంధ్రప్రదేశ్‌కు ఆక్సిజన్ అందించి ప్రాణం పోశారని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. కడపలో జరుగుతున్న మహానాడు కార్యక్రమంలో గ్రామీణ అభివృద్ధి కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ బుధవారం మాట్లాడారు. '40 ఏళ్ల అనుభవాల విశ్వవిద్యాలయం, నిత్య నూతన ఆలోచనల విజ్ఞాన క్షేత్రం చంద్రబాబని, ఓటమికి దడవని గుండె, ఒక చేత్తో పసుపు జెండా, మరో చేత్తో అభివృద్ధి అజెండా పట్టుకొని భవిష్యత్తుకు భరోసా ఇస్తున్నారని కొనియాడారు. పోయిన ఐదేళ్లలో జగన్మోహన్ రెడ్డి పూర్తి అధికారం ఉంది. కావాల్సినంత మంది ఎంపీలు ఉన్నారు. కావాల్సిన అవినీతి సొమ్ము ఉంది. అయినాగానీ ఏమి చేయలేక పోయారు. ఈరోజు చూస్తే తెలుగువాడు తలఎత్తుకునేలా, తెలుగు జాతి గర్వపడేలా, ప్రపంచమంతా మన వైపు చూసేలా అమరావతి నగరం అద్భుతంగా రూపుదిద్దుకోబోతుంది. అమెరికాలో కూడా లేనటువంటి స్థాయిలో 2014-19 మధ్య అమరావతికి రెండు యూనివర్సిటీలు వచ్చాయన్నారు. రాబోయే అమరావతి మహా నగరం చరిత్రలో ఒక మైలురా యిగా మిగిలిపోబోతుంది. ఆగిపోయిన పోలవరాన్ని కదిలించడానికి చంద్రబాబు ఎన్ని సార్లు ఢిల్లీకి వెళ్లారో, కేంద్ర మంత్రులతో ఎలా కలిసేవారో కళ్లారా చూశాన న్నారు. ప్రతి ఇంటికి నీరు అందించాల్సిన జల జీవన్ మిషన్ స్కీమ్‌కు రూ.20 వేల కోట్ల బడ్జెట్ వచ్చిందన్నారు. జగన్ కేవలం రూ.2000 కోట్లు ఖర్చు పెట్టి 12 వేల కోట్లు నష్టం చేశారన్నారు. చంద్రబాబు దృష్టి, దార్శనికత వల్లే ఆంధ్రప్రదేశ్‌కు భవిష్యత్తు ఉంది' అంటూ పెమ్మసాని కొనియాడారు.

నర్సింగ్ కళాశాలలో ప్రవేశాలకు ఏపీ ఎన్ సెట్-2025

ఎంఎం గ్రూప్ కళాశాలల అధినేత మేదరమెట్ల రామ శేషగిరిరావు

నరసరావుపేట టౌన్, మే 28 (ఆంధ్రజ్యోతి) : బీఎస్సీ నర్సింగ్ నాలుగు సంవత్సరాల డిగ్రీ కోర్సులో జాయిన్ ఆయ్యే విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తొలిసారిగా ఏపీ ఎన్ సెట్-2025 నిర్వహిస్తుందని ఎంఎం గ్రూప్ కళాశాలల అధినేత మేదరమెట్ల రామశేషగిరిరావు బుధవారం తెలిపారు. కంప్యూటర్ ఆధారిత ప్రవేశ పరీక్షకు నోటిఫికేషన్ మే 28న జారీ చేశారన్నారు. ఆన్‌లైన్ దరఖాస్తులు మే 28 ఉదయం 11 గంటల నుంచి జూన్ 20 సాయంత్రం 6 గంటల వరకు డీఆర్ఎన్‌టీఆర్‌డాట్‌యుహెచ్ఎస్‌ఏపీడాట్ ఇన్ ద్వారా అందుబాటులో ఉంటాయన్నారు. హాల్ టిక్కెట్లు జూన్ 25న ఉదయం 10 గంటల నుంచి డీఆర్‌ఎన్‌టీఆర్‌డాట్ యుహెచ్ఎస్ఏపీ డాట్ ఇన్‌లో కూడా డౌన్‌లోడ్ చేసుకోవడానికి అందుబాటులో ఉంటాయన్నారు. ప్రవేశ పరీక్ష జూలై 6 ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు జరుగుతుందన్నారు. తాత్కాలిక సమాధానాల కీ జూలై 7న విడుదల చేస్తారని, అభ్యంతరాలను జూలై 7 నుంచి 9 వరకు సమర్పించవచ్చునని చెప్పారు. తుది కీ, ఫలితాలు డాక్టర్ ఎన్టీఆర్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్‌సైన్సెస్ వెబ్‌సైట్‌లో ప్రదర్శించబడతాయన్నారు.

మార్కెటింగ్‌లో భారీగా బదిలీలు

- విజిలెన్స్ కేసులో ఉన్న వారందరినీ సాగనంపిన కమిషనర్
- గతంలో ఎన్నడూ లేని విధంగా జోన్ దాటి సూపర్‌వైజర్లకు స్థానచలనం
- ఈ విషయంలో జాయింట్ డైరెక్టర్లకు అధికారాల కోత
- బదిలీల వెనక అధికార పార్టీ నేతల సిఫార్సులున్నాయని ఆరోపణలు

గుంటూరు, మే 28 (ఆంధ్రజ్యోతి): మార్కెటింగ్ జిల్లా శాఖలో భారీగా అధికారుల బదిలీలు జరిగాయి. చుట్టు గుంటలోని ఆ శాఖ కమిషనరేట్‌కు అధికారులను పిలిపించి కమిషనర్ విజయ సునీత బదిలీల కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ విషయంలో జాయింట్ డైరెక్టర్ స్థాయి అధికారులను కూడా పక్కన పెట్టేశారు. గతంలో ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన సూపర్‌వైజర్ స్థాయి అధికారుల బదిలీలు జరిగేవి. ఒకవేళ వేరే జిల్లాలకు బదిలీ చేసినా పరస్పర ట్రాన్స్‌ఫర్లు జరిగేవి. అలాంటిది ఈ దఫా జోన్ దాటించి బదిలీలు చేశారు. దీనిపై కొంత మంది అధికారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని మార్కెటింగ్ ఉద్యోగుల సంఘం దృష్టికి తీసుకెళ్లి ప్రిన్సిపల్ సెక్రెటరీకి ఫిర్యాదు చేయాలని, అవసరమైతే న్యాయపోరాటానికి దిగాలని కోరుతున్నారు.

గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీపై ఇటీవల విజిలెన్స్ నివేదిక సమర్పించిన విషయం తెలిసిందే. మొత్తం 18 మంది అధికారులపై ఆ శాఖ నివేదిక సమర్పించింది. దీనిపై ప్రభుత్వం క్రమశిక్షణ చర్యలకు ఉపక్రమించింది. వాళ్లతో పాటు మరికొందరిని కూడా సాగనంపింది. గ్రేడ్-2 సెక్రెటరీ ఆంజనేయసింగ్, గ్రేడ్-3 కార్యదర్శి శ్రీకాంత్, అసిస్టెంట్ సెక్రెటరీలు ఆనందభాస్కర్, జయరామిరెడ్డి, యూడీసీ నరేంద్ర, సూపర్‌వైజర్లు జీ మురళీకృష్ణ, షేక్ కరీం, జీ యల్లమంద, జీ శివకుమారి, షేక్ ఫాతిమూన్, కే అంబిక, కే సాంబిరెడ్డి, కేవీఎస్ నాగరాజు, ఎం శ్రీనివాసరావు, ఏ రమేష్‌బాబు, దిల్ బహదూర్, వీ సుధాకర్‌రావు, సీహెచ్ శివారెడ్డి, షేక్ ముస్తఫా, సీహెచ్ పెద్దారావు, ఎం వీ రాఘవరావు, జేఎంఎస్ ఖాజా, డ్రైవర్ కే శ్రీనివాసరావులను వేరే జిల్లాలకు బదిలీ చేశారు. అలానే తాడికొండ ఏఎంసీలో పోస్టింగ్ కలిగి గుంటూరు ఏఎంసీలో డిప్యూటేషన్‌పై ఉన్న రమాదేవిని వెనక్కు పంపించారు.



డీడీగా దివాకర్

మార్కెటింగ్ శాఖ గుంటూరు డిప్యూటీ డైరెక్టర్‌గా కృష్ణా జిల్లాలో విధులు నిర్వహిస్తున్న దివాకర్‌ని పోస్టింగ్ చేశారు. ఆయన గతంలో గుంటూరు ఏఎంసీకి సెక్రెటరీగా విధులు నిర్వహించారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న జాన్సీరాణిని బదిలీ చేసి పోస్టింగ్ ఇవ్వలేదు.

ఏడీ రాజబాబు బదిలీ

మార్కెటింగ్ ఏడీ బీ రాజబాబుని ఎన్‌టీఆర్ జిల్లాకు కమిషనర్ బదిలీ చేశారు. ఆయన్ని తిరువూరు ఏఎంసీకి సెక్రెటరీగా నియమిస్తూ ఎన్‌టీఆర్ జిల్లా మార్కెటింగ్ ఏడీగా కూడా అదనపుబాధ్యతలు కేటాయించారు. బదిలీ అయిన రాజబాబు స్థానంలో ఇక్కడికి ఎవరిని పోస్టింగ్ చేశారనే దానిపై స్పష్టత రాలేదు.

నామ్‌కే వాస్తేగా జేడీలు

మార్కెటింగ్ శాఖలో రాష్ట్ర వ్యాప్తంగా నలుగురు జాయింట్ డైరెక్టర్లు ఉన్నారు. వీరి పరిధిలోనే ఆరు నుంచి ఏడు జిల్లాలు ఉంటాయి. గతంలో సూపర్‌వైజర్ స్థాయి ఉద్యోగుల బదిలీలు జేడీల వద్దనే జరిగేవి. అలాం టిది ఈ దఫా నలుగురు జేడీలను కమిషనర్ పక్కన పెట్టేశారు. దీనిపై ఒక జేడీ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం.

టీడీపీకి భాష్యం ప్రవీణ్ రూ.43 లక్షల విరాళం

మహానాడులో సీఎం చంద్రబాబుకి చెక్కు అందజేత

పెదకూరపాడు,మే 28 (ఆంధ్రజ్యోతి) తెలుగుదేశం పార్టీ స్థాపించి 43 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పార్టీ నిధికి టీడీపీ జాతీయ అధ్యక్షులు, సీఎం చంద్రబాబు నాయుడుకు రూ.43 లక్షల చెక్కును పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ విరాళంగా అందించారు. కడపలో మహానాడు రెండో రోజు బుధవారం సభా వేదికపై చంద్రబాబుకి చెక్కును ప్రవీణ్ అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ మాట్లాడుతూ కార్యకర్తల సంక్షేమమే లక్ష్యంగా పని చేసే ఏకైక పార్టీ తెలుగుదేశం మాత్రమేనన్నారు. తన రాజకీయ జీవితానికి తెలుగు దేశం పార్టీనే మూలాధారమని.. కార్యకర్త నుంచి నేడు శాసనసభ సభ్యునిగా తనను టీడీపీ ప్రజల ముందు నిలబెట్టిందన్నారు. తెలుగువారి ఆరాధ్య దైవం నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగు దేశం పార్టీ తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా విరాజిల్లుతుందన్నారు. మంత్రి లోకేశ్ సహకారంతో ఎల్లప్పుడూ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తామన్నారు. ఈ సందర్భంగా మహానాడులో ఎన్టీఆర్ విగ్రహానికి భాష్యం ప్రవీణ్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

సీఎం చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి : అనగాని

రేపల్లె, మే 28 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమని రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపా రు. కడపలో జరుగుతున్న మహానాడులో బుధవారం రెండో రోజున రాష్ట్రాభివృద్ధికి సంబంధించిన కొన్ని అంశాలు ముఖ్యమం త్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకుని వెళ్లారు. ఈ సందర్భంగా ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన సూపర్‌సిక్స్ పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని తెలిపారు. రానున్న విద్యాసంవత్సరానికి విద్యార్థులు ఎంతమంది ఉంటే అంతమందికి తల్లికి వందనం కార్యక్రమం కింద నగదు జమచేస్తామని పేర్కొన్నారు. ఆగస్టు 15వ తేది నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్ర యాణంను కల్పించనున్నట్లు తెలిపారు. తెలుగుదేశం పార్టీ ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి తెలుగువాడి కీర్తి ప్రతిష్టలను దేశవ్యాప్తంగా చాటిచెప్పింది ఎన్టీఆర్ అన్నారు. ఆయన అడుగుజాడల్లో చంద్రబాబునాయుడు పయనిస్తూ రాష్ట్రాభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. విద్యావ్యవస్థలో అనేక మార్పులు తీసుకువచ్చి విద్యార్థులకు ఉత్తమ బోధన అందించేందుకు తండ్రికి తగ్గ తనయుడుగా మంత్రి లోకేశ్ ముందుకు వెళుతున్నారన్నారు. రాష్ట్రాన్ని నాలుగేళ్లలో ఇచ్చి న హామీలే కాకుండా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసే దిశగా ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు.

నూతన భవన సముదాయానికి రూ. 6 లక్షల విరాళం



సామినేని కోటేశ్వరావుకు చెక్కును అందజేస్తున్న గద్దె రమేష్

గుంటూరు(తూర్పు), మే 28(ఆంధ్రజ్యోతి): స్థానిక జేకేసీ రోడ్డులో కమ్మ జన సేవా సమితి ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న భవన సముదాయంలో ఒక గదికి అయ్యే ఖర్చు రూ. 6 లక్షల విరాళాన్ని గుంటూరు నగరానికి చెందిన పారిశ్రామిక వేత్త గద్దె రమేష్ ప్రకటించారు. స్థానిక కుందుల రోడ్డులోని కమ్మ బాలికల వసతి గృహంలో సమితి అధ్యక్షుడు సామినేని కోటేశ్వరరావుకు ఈ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా సామినేని కోటేశ్వరరావు మాట్లాడుతూ ఆడపిల్లల భవిత కోసం దాతలు అందజేస్తున్న విరాళాన్ని పారదర్శకంగా ఖర్చు పెడుతున్నామని తెలిపారు. రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఈ ఏడాది ఫీజులో వెయ్యి రూపాయిలను తగ్గించేలా నిర్ణయం తీసుకున్నట్టు పేర్కొన్నారు. గద్దె రమేష్ మాట్లాడుతూ నూతన భవనంలో భాగస్వామి అవుతున్నందుకు సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు గోరంట్ల పున్నయ్య చౌదరి, మర్రిపూడి సీతారామయ్య, వడ్లమూడి శివరామకృష్ణయ్య పాల్గొన్నారు.

కదిలేదే లేదు

(3వ పేజీ తరువాయి)

ఒక ఏడీఏను నియమించినా జాయిన్ కాకుండా అడ్డుకున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా అదే మండల వ్యవసాయ అధికారి ఏడీఏగా కొనసాగుతూ ఉన్నారు. 17 ఏళ్ల నుంచి ఓడీపై కొనసాగుతున్న నిర్వాహకం తేటతెల్లమవుతోంది.

వైసీపీ నేపథ్యం ఉన్నా లేఖలు..

గుంటూరు ఏడీఏ పోస్టు వ్యవహారం వివాదాస్పదంగా మారింది. ఓ అధికారికి గుంటూరు రూరల్ మండలంలోని వైసీపీ ముఖ్య నేతలతో బంధుత్వం కూడా ఉంది. అదే అధికారి గతంలో ఈ ప్రాంతంలో పనిచేసి నప్పుడు అనేక ఆరోపణలు కూడా వచ్చాయి. ఇప్పుడు అదే అధికారిని గుంటూరు ఏడీఏ నియమించాలని సిఫార్సు లేఖలు ఇవ్వడం వివాదాస్పద మైంది. పూర్తిగా వైసీపీ నేపథ్యం ఉన్న వారికి సిఫార్సు లేఖలు ఇవ్వడంపై వ్యవసాయ శాఖలోని పలువురు అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో గుంటూరు జిల్లాకు చెందిన ఓ అధికారి టీడీపీకి అనుకూలమని ఆయన్ను బలవంతంగా తొలగించారు. ఆయన్ను అదే పోస్టులో కొనసాగించాలని ఓ సీనియర్ ఎమ్మెల్యే లేఖ ఇచ్చిన తర్వాత కూడా సుదూర ప్రాంతా నికి పంపారు. కొందరు వ్యక్తులు అధికారుల విషయంలో ప్రజాప్రతి నిధుల కార్యాలయాల్లోని సిబ్బందిని పక్కదారి పట్టించి ఇటువంటి బదిలీలకు శ్రీకారం చూడుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.

టోటల్‌గా కలెక్షన్...

అయితే ప్రస్తుతం వ్యవసాయ శాఖలో జరుతున్న బదిలీల ప్రక్రియపై తీవ్రమైన అవినీతి ఆరోపణలు వస్తున్నాయి. ఎన్ని సిఫార్సు లేఖలు ఉన్నా కొందరు అధికారులు కప్పం చెల్లించాల్సిందే అని ము ఖం మీదే చెబుతున్నట్లు తెలుస్తుంది. అదేమంటే ఓ ముఖ్యమైన వ్యక్తి ని లైన్‌లో పెట్టి మాట్లాడిస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

మద్దతు.. మమ

(3వ పేజీ తరువాయి)

వ్యక్తమవుతున్నది. ధాన్యం క్వింటాకు మద్దతు ధర రూ.69 విదిల్చిందని రైతులు వాపోతున్నారు. ఎంతో కాలంగా ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేస్తున్నా కేంద్ర ప్రభుత్వం స్పందించలేదు. క్వింటా ధాన్యం మద్దతు ధర రూ.2300 నుంచి రూ.2369కి పెంచింది. కింటా ధాన్యం మద్దతు ధర రూ.500 నుంచి 600 వరకు పెంచి ఉంటే మేలు జరిగి ఉండేదని రైతులు అభిప్రాయ పడుతున్నారు. కందులకు క్వింటాకు రూ.7550 నుంచి రూ.8000కు, పత్తి మద్దతు ధర క్వింటాకు రూ.7121 నుంచి రూ.7710కి పెరిగింది. మొక్కజొన్నకు మద్దతు ధర క్వింటాకు రూ.2225 నుంచి 2400కి పెంచించారు. మొక్కజొన్న, పత్తి, కందికి కూడా ఇంకా మద్దతు ధర పెంచాలని రైతులు కోరుతున్నారు. మినుములు క్వింటాకు రూ.400, జొన్నలు క్వింటాకు రూ.328 మద్దతు ధర పెరిగింది.

కోవర్టులపై కన్నెర్ర

(3వ పేజీ తరువాయి)

కోవర్టులు అనే శీర్షికతో 'ఆంధ్రజ్యోతి'లో వెలువడిన కథనం రాజకీయవర్గాల్లో కలకలం సృష్టించింది. మాచర్ల జంట హత్యల ఉదంతంతో కోవర్టుల తీరును గమనించిన టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు కడపలో మహానాడు వేదికగా తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. పార్టీలో కొంతమంది ప్రత్యర్థులతో చేతులు కలిపి మనమధ్య కోవర్టులుగా ఉంటున్నారు.. వైసీపీ నేతల ప్రోత్సాహంతో హత్యా రాజకీయాలు చేస్తున్నారు.. ఇలాంటి తప్పుడు పనులు చేసే ఏ ఒక్కరిని కూడా వదిలిపెట్టను.. గుడ్డిగా ఇక ఎవరినీ నమ్మం.. అంటూ తీవ్రస్థాయిలో హెచ్చరికలు జారీ చేశారు. దీంతో వైసీపీకి కోవర్టులుగా వ్యవహరిస్తున్న చిన్నస్థాయి నుంచి పెద్ద స్థాయి నేతల వరకు వణికిపోతున్నారు.

నామినేటెడ్ పదవుల వైపు చూపు..

అధికారం వచ్చాక కొందరు.. అధికారం వస్తుందని ముందే గ్రహించి ఎన్నికలకు కొద్ది రోజుల ముందే కూటమి నీడకు వచ్చిన నేతల్లో కొందరు ఇప్పటికీ మాజీ ముఖ్యమంత్రి జగన్‌కు, ఆయన అరాచక బ్యాచ్‌కు కోవర్టులుగా వ్యవహరిస్తున్నారు. వీళ్లైతే హత్యలు, లేకుంటే దాడులు చేస్తూ దానికి ఆధిపత్య పోరుగా రంగు పులుముతూ కోవర్టులమనే విషయం బహిర్గతం కాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. వీరిలో కొందరైతే నామినేటెడ్ పదవులపై కూడా కన్నేశారు. దీంతో పార్టీ కష్టకాలంలో వెన్నంటి ఉంటూ ఆర్థికంగా తోడ్పాటు అందించిన వారిని పక్కకునెట్టి పదవులు చేజిక్కించుకునే ప్రయత్నంలో ఉన్నారు. తమలాగా పార్టీ కోసం పాటు పడిన వారిలో ఎవరికి పదవి దక్కినా సంతోషిస్తాం కానీ కోవర్టులకు పదవులు దక్కితే తాము తలెత్తుకొని ఎలా తిరగ్గలమని పార్టీ వీరాభిమానులు ఆవేదన చెందుతున్నారు. చంద్రబాబు హెచ్చరికతో ఈ కోవర్టుల బెదత వీడుతుందేమో చూడాలి.

నీటి కుంట.. ఉపాధికి తంటా

(3వ పేజీ తరువాయి)

కూలీలకు ఉపాధి దొరకడంతో పాటు, రైతులకు నీటి వసతి ఉంటుందని భావించింది. అయితే పొలంలో చెరువు వల్ల పంటలకు కలిగే ప్రయోజనాలను వారికి వివరించి నిర్మాణానికి అంగీకరించేలా రైతులను చైతన్య పరచడంలో యంత్రాంగం విఫలమైంది. పల్నాడు, గుంటూరు, బాపట్ల జిల్లాల పరిధిలో 12,000 పొలం చెరువులు నిర్మించాలని లక్ష్యం కాగా ఇప్పటికి 1,513 చెరువులను మాత్రమే నిర్మించారు. పనులు చేపట్టడంలో నెలకొన్న నిర్లక్ష్యం ఉపాధి కార్మికులకు శాపంగా మారింది. గ్రామంలోనే పనులు లభించే పరిస్థితికి వారు దూరమయ్యారు. చెరువుల నిర్మాణం అంతంతమాత్రంగా ఉండ టంతో కార్మికుల ఉపాధికి గండిపడింది.పల్నాడు జిల్లాలో 6,500 నీటి కుంటలకు 4,528 నీటి కుంటలను ప్రభుత్వం మంజూరు చేసింది. అయితే వీటిలో 1,663 కుంటలకు 777 మాత్రమే అంటే 17.16 శాతం పూర్తి చేసినట్లు డ్వామా అధికారులు తెలిపారు. గుంటూరు జిల్లాలో 1,500 నీటి కుంటలు లక్ష్యం కాగా 776 మంజూరయ్యాయి. వీటిలో 100 అంటే 12.89 శాతం పనులు పూర్తయ్యాయి. బాపట్ల జిల్లాలో 4,000 సేద్యపు నీటి కుంటలకు 2,298 మంజూరు చేశారు. వీటిలో 636 అంటే 26.60 శాతం నిర్మించారు.

ఆ ప్రాంతం.. యమ డేంజర్

❑ నిత్యం అక్కడ రోడ్డు ప్రమాదాలు ❑ హైవే విస్తరణలో భాగంగా అక్కడ నిలిచిన పనులు



ప్రమాద భరితంగా ఉన్న ప్రాంతం

పెదకాకాని, మే 28(ఆంధ్రజ్యోతి): జాతీయ రహదారిని పెదకా కానిలో విస్తరించారు..... కానీ ఒకచోట రోడ్డు విస్తరణ మరిచారు..... ఆ ప్రాంతమే యమ డేంజర్‌గా మారింది..... నిత్యం రోడ్డు ప్రమాదాలు జరగటం.... ఎందరినో ఆ ప్రాంతం కబలిస్తుంది.... మరికొందరిని క్షతగాత్రులుగా మారుస్తుంది.... దీంతో పెదకాకానిలో ఆ కొద్ది ప్రాంతం దాటితే అమ్మయ్య..... ఈరోజుకు ప్రాణాలు దక్కినట్టే అన్నట్లుంది అక్కడ ప్రజల పరిస్థితి... సంబంధించిన వివరాలు ఎలా ఉన్నాయి...... పెదకాకానిలో గత కొన్నేళ్ల క్రితం జాతీయ రహదారిని నాలుగు లైన్లుగా విస్తరించారు. సైడ్ అప్రోచ్ రోడ్లను కూడా విస్తరించారు. అయితే పెదకాకాని సెంటర్‌కు సమీపంలోని గౌడపాలెం వెళ్లే మూల టర్నింగ్ వద్ద ఒక భవనాన్ని హైవే అధికారులు వదిలేశారు. ఆ భవనానికి సంబంధించి నష్టపరిహారం కూడా చెల్లించారు. కానీ ఆ భవనాన్ని కూల్చకుండా వదిలేశారు. దీంతో గౌడపాలెం గుండా వచ్చే వాహనాలు..... హైవే నుంచి వచ్చే వాహనాలు అక్కడ కలుస్తుంటాయి. ఇటువంటి కీలక ప్రాంతంలో రోడ్డు పూర్తిగా కుషించుకు పోయింది. రెండు పక్కల నుంచి వచ్చే వాహనదారులు కనపడరు. దీంతో అనేకమంది ప్రతిరోజు ఈ ప్రాంతంలో రోడ్డు ప్రమాదానికి గురవుతున్నారు. ఇటీవల అనేక రోడ్డు ప్రమాదాలు జరిగాయి... ఇక్కడ జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక ప్రముఖ సింగర్ మృతి చెందాడు. అదేవిధంగా ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన ఓ బస్సు ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో మరో వ్యక్తి దుర్మరణం చెందారు. ఇలా చెప్పుకుంటూ పోతే అనేకమంది మృత్యువాత పడగా..... మరికొందరు గాయాలతో క్షతగాత్రులుగా మిగిలారు. ఇప్పటికైనా హైవే అధికారులు స్పందించాల్సి ఉంది. రోడ్డుకు అడ్డంగా ఉన్న ఆ భవనాన్ని తక్షణమే కూల్చివేయాలని పెదకాకాని ప్రజలు కోరుకుంటున్నారు.

నేడు ఆచార్య నాగార్జునుడి విగ్రహావిష్కరణ

● డాక్టర్ పీసీ సాయిబాబు

బాపట్ల, మే 28(ఆంధ్రజ్యోతి) : ఆచార్య నాగార్జునుడి జన్మస్థలమైన యాజలి గ్రామంలో ఆయన విగ్రహాన్ని గురువారం ఉదయం ఆవిష్కరించనున్నారు. పోరంఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ విగ్రహాన్ని బాపట్ల జిల్లా కలెక్టర్ వెంకటమురళి ఆవిష్కస్తారని పోరంఫర్ బెటర్ బాపట్ల కార్యదర్శి పీసీ సాయిబాబు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. యాజలి మండలపరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో విగ్రహాన్ని ఏర్పాటు చేశారన్నారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.25 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	121, 129, 140
చికెన్ విత్ స్కిన్(కిలో)	228.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	238.00

పల్నాడు వార్తలు

మాచర్ల ◆ గురజాల ◆ సత్తెనపల్లి ◆ పెదకూరపాడు

సుబ్రహ్మణ్య స్వామికి వెండి ఆభరణాలు



వెండి ఆభరణాలను ఈఓ రేఖకు అందజేస్తున్న భక్తులు వీరయ్య దంపతులు

అమరావతి, మే 28 (ఆంధ్రజ్యోతి): బాల చాముండికా సమేత అమరేశ్వరాలయంలోని సుబ్రహ్మణ్యస్వామికి ధరణికోట గ్రామానికి చెందిన భక్తులు కామని వీరయ్య సాంబ్రాజ్యం దంపతులు రూ.3లక్షల విలువైన 2.4కేజీల వెండి ఆభరణాలను దేవస్థాన కార్యనిర్వహణాధికారి రేఖకి అందజేశారు. ఆభరణాలను ఆలయ అర్చకులు స్వామివారికి అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించి దాతలకు ఆశీర్వచనం అందజేశారు.

మహానాడులో పాల్గొన్న వెన్నా



మహానాడుకు హాజరైన కొమ్మాలపాటి శ్రీధర్, వెన్నా సాంబశివారెడ్డి తదితరులు

బెల్లంకొండ, మే 28(ఆంధ్రజ్యోతి): కడప జిల్లాలో నిర్వహిస్తున్న మహానాడు కార్యక్రమానికి పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్, గుంటూరు మిర్చి యార్డు మాజీ చైర్మన్ వెన్నా సాంబశివారెడ్డి హాజరయ్యారు. బెల్లంకొండ మండలం నుంచి టీడీపీ నేతలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో వెళ్లారు.

అచ్చంపేట కార్యకర్తల రక్తదానం



మహానాడులో రక్తదానం చేస్తున్న అచ్చంపేట టీడీపీ కార్యకర్త జంపాని నాని

అచ్చంపేట, మే 28(ఆంధ్రజ్యోతి): అచ్చంపేటకు చెందిన జంపాని నాని బుధవారం మహానాడులో జరిగిన రక్తదాన శిబిరంలో రక్తదానం చేశారు. అనంతరం డాక్టర్లు నానికి ప్రశంసాపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రవీణ్‌తో పాటు మండల పార్టీ అధ్యక్షుడు నందిగం ఆశీర్వాదం, మచ్చ నవీన్, రాయిడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పల్నాడు జిల్లా తెలుగు రైతు నేతలు..

పెదకూరపాడు, మే 28(ఆంధ్రజ్యోతి): కడపలో జరిగిన టీడీపీ మహానాడులో పెదకూరపాడు నియోజకవర్గ పల్నాడు జిల్లా తెలుగు రైతు నేతలు పాల్గొన్నారు. వీరిలో పల్నాడు జిల్లా తెలుగు రైతు జిల్లా ప్రధానకార్యదర్శి భాష్యం ఆంజనేయులు, తెలుగు రైతు జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి పరుచూరి పూర్ణచంద్రరావు, మండల పార్టీ నేతలు మంచాల రమేష్, పాలడుగు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

రాజుపాలెం తెలుగు తమ్ముళ్లు...

రాజుపాలెం, మే 28(ఆంధ్రజ్యోతి): టీడీపీ మహానాడుకు మండలంలోని పలు గ్రామాల నుండి తెలుగు తమ్ముళ్లు భారీగా తరలివెళ్లారు. మండల పార్టీ అధ్యక్షుడు పల్లపాటి పెద్దిరాజు ఆధ్వర్యంలో కొంతమంది తమ్ముళ్లు సోమవారం రాత్రి తరలివెళ్లారు. మరికొంత మంది బుధవారం తెల్లవారుజామున వెళ్లారు. మండలంలోని పలు గ్రామాల నుండి సుమారు 500మందికి పైగా టీడీపీ శ్రేణులు తరలివెళ్లారు.

చెన్నాయపాలెంలో సిమెంట్ ఫ్యాక్టరీ నిర్మించాలి

మాచవరం, మే 28(ఆంధ్రజ్యోతి): మండలంలోని చెన్నయపాలెం గ్రామంలో సరస్వతి సిమెంట్ ఫ్యాక్టరీ నిర్మాణం చేపట్టేలా ప్రభుత్వం చర్యలు తీసుకొని నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్ కోరారు. బుధవారం మాచవరంలో సీపీఐ మండలస్థాయి సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హుస్సేన్ మాట్లాడుతూ అతి తక్కువ రేట్లకు భూములు తీసుకుని సుమారు 15 సంవత్సరాలు కావస్తున్నా ఫ్యాక్టరీ నిర్మాణం ఊసే లేదన్నారు. అనంతరం సీపీఐ మండల కార్యదర్శిగా నవులూరి యలమందను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి మందపాటి రమణారెడ్డి, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు వెంకటరావు, బాబూరావు, నాగుల్ మీరా, మీరాబీ, కృష్ణారెడ్డి, చాంద్‌బీ తదితరులు పాల్గొన్నారు.

యోగాతో రుగ్మతలు దూరం...

దాచేపల్లి, మే 28 (ఆంధ్రజ్యోతి): యోగాతో పలు రకాల రుగ్మతలు తొలగిపోతాయని దాచేపల్లి ఎంపీడీవో రవి కుమార్ అన్నారు. బుధవారం కేసానుపల్లి గ్రామ సచివాలయంలో పలు ఆసనాలను వేశారు. ఆయా కార్యక్రమాల్లో పంచాయతీ కార్యదర్శి బాలాజీ నాయక్, గ్రామ టీడీపీ నాయకులు నెల్లూరి రామ కోటయ్య, కోట శాయన్న, షేక్ జానయ్య, అంగన్‌వాడీ టీచర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

31న పింఛన్ల అందజేత

పిడుగురాళ్ల, మే 28(ఆంధ్రజ్యోతి): జూన్ 1వ తేదీ ఆదివారం రావడంతో పింఛన్‌దారులకు ఒకరోజు ముందుగానే పింఛన్లు పంపిణీ చేయనున్నట్లు మున్సిపల్ కమిషనర్ శ్రీధర్, ఎంపీడీఓ రామచంద్రరావు తెలిపారు. 31వ తేదీ శనివారం ఉదయం 7 గంటలకు సచివాలయ సిబ్బంది లబ్దిదారుల ఇంటికే వెళ్లి పింఛన్లను అందజేస్తారని తెలిపారు.

రాష్ట్ర బూత్‌కమిటీ విభాగం ప్రధాన కార్యదర్శిగా కోటేశ్వరరావు

గురజాలకు చెందిన వైసీపీ సీనియర్ నేత కర్రా చినకోటేశ్వరరావు రాష్ట్ర బూత్ కమిటీ విభాగం ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర పార్టీ కార్యాలయం నుండి ఉత్తర్వులు కోటేశ్వరరావు అందుకున్నారు. బుధవారం మాజీ ఎమ్మెల్యే మహేష్‌రెడ్డిని కోటేశ్వరరావు కలిశారు.

1 నుంచి డీలర్ల వద్దే రేషన్ పంపిణీ

జూన్ 1వ నుండి రేషన్ దుకాణాల వద్దే డీలర్లు రేషన్ పంపిణీ చేస్తారని తహసీల్దార్ జె.మధుబాబు తెలిపారు. ప్రతినెల 1వ తేదీ నుండి 16వరకు రేషన్ దుకాణాలు తెరిచి వుంచాలని ఆయన తెలిపారు. 1వ తేదీన డీలర్ల పరిధిలో ప్రజాప్రతినిధులతో పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించాలని తహసీల్దార్ తెలిపారు.

బలహీన వర్గాలకు గుర్తింపునిచ్చిన ఎన్‌టీఆర్

● జయంతి వేడుకల్లో టీడీపీ నాయకులు



పిడుగురాళ్ల తహసీల్దార్ కార్యాలయంలో ఎన్‌టీఆర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న తహసీల్దార్ మధుబాబు, రెవెన్యూ శాఖ అధికారులు



దాచేపల్లి: నారాయణపురంలో ఎన్‌టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న టీడీపీ నాయకులు, వడ్డెర సొసైటీ కార్మికులు

పిడుగురాళ్ల, మే 28(ఆంధ్రజ్యోతి): మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టీ రామారావు జయంతిని పిడుగురాళ్ల రెవెన్యూ కార్యాలయం, మున్సిపల్ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయం, అన్ని సచివాలయాల్లో నిర్వహించారు. పిడుగురాళ్ల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మధుబాబు, డీటీ శర్మ, పలు గ్రామాల వీఆర్‌ఓలు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ రామచంద్రరావు, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ పి.శ్రీధర్, సిబ్బంది ఎన్‌టీఆర్ జయంతిని నిర్వహించారు. పట్టణ పార్టీ కార్యాలయంలో ఎన్‌టీఆర్ చిత్రపటానికి పలువురు నాయకులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమాలలో పట్టణ పార్టీ అధ్యక్షుడు పాండురంగ శ్రీను, షేక్ బాబావలి, సయ్యద్ అమీర్‌అలి, వడ్డవల్లి సాంబశివరావు, వున్నం అంజనేయులు, కొమ్మినేని రామచంద్రరావు, కార్ సైదా, సుతారు నాగమల్లేశ్వరరావు, నల్లపాటి నెహ్రూ, వీవీ నాగేశ్వరరావు, జొన్నలగడ్డ శ్రీను, కామిశెట్టి రమేష్, కోట హరి, కందుల శ్రీనివాసరావు, పోట్ల బ్రహ్మం, చల్లగుండ్ల సైదయ్య, హనుమంతరావు, బొల్లా శ్రీను, శివ, విష్ణు పాల్గొన్నారు.

● మాచవరం: మండలంలోని అన్ని గ్రామాల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో పార్టీ శ్రేణులు, అధికారులు ఎన్‌టీఆర్ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఆయా గ్రామాల్లో టీడీపీ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్‌చేశారు. ఎంపీడీవో కార్యాలయం, అన్ని గ్రామాల సచివాలయాల్లో ఎన్‌టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమాల్లో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

● దాచేపల్లి: ఎన్టీఆర్ జయంతి వేడుకలను వాడవాడలా ఘనంగా జరుపుకున్నారు. దాచేపల్లి నగర పంచాయతీలోని నారాయణపురం నడికూడి రైల్వేస్టేషన్ రోడ్డులో ఎన్‌టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. టీడీపీ కార్యాలయం, రామాపురం, మాదినపాడు, తక్కెళ్ళపాడు, పెదగార్లపాడు, శ్రీనగర్, కేసానుపల్లి, పెదగార్లపాడు దాచేపల్లిలో కూరాకుల నాగేశ్వరరావు, బొమ్మిరెడ్డి సత్యం తదితరులు ఎన్‌టీఆర్ విగ్రహాలకు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

యుగ పురుషుడు ఎన్టీఆర్

ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు



మాచర్లలో నిర్వహిస్తున్న ఎన్టీఆర్ జయంతి వేడుకలు



కారంపూడిలో నిర్వహిస్తున్న ఎన్టీఆర్ జయంతి వేడుకలు

మాచర్ల రూరల్, మే 28 (ఆంధ్రజ్యోతి): స్వర్గీయ ఎన్టీఆర్ జయంతిని బుధవారం మండలంలోని విజయపురిసౌత్‌లో టీడీపీ, జనసేన నేతల ఆధ్వర్యాన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టీడీపీ విజయపురిసౌత్ అధ్యక్షుడు బొల్లా వెంకటేశ్వర్లు చౌదరి, ఆడెపు కోటయ్య, మత్స్యకారుల సంఘం అధ్యక్షుడు మైలపల్లి అప్పలరాజు, జనసేన అధ్యక్షుడు రాహుల్, చంద్రశేఖర్, కట్టా రాజు, చరణ్, రాంచంద్, పవన్, రాజారావు, చంటి, యాకోబు, నాగభూషణం, లతీఫ్ పాల్గొన్నారు.

● మాచర్లటౌన్: యుగపురుషుడు ఎన్టీఆర్ అని మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు అన్నారు. ఎన్టీఆర్ జయంతిని మాచర్లలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ మధార్‌సాహెబ్, మద్దిగపు చిన వెంకట్రామిరెడ్డి, కూనిశెట్టి వెంకటేశ్వర్లు, పోలూరి నరసింహారావు, కొమెర అనంతరాములు, ముటుకూరు సుభాని, సంబోషు వేణు పాల్గొన్నారు.

● దుర్గి: దుర్గి మండలంలో జరిగిన ఎన్టీఆర్ జయంతి కార్యక్రమంలో మేకల దాసు, సింగు నాగేశ్వరరావు, మాగులూరి నారయ్య, సూరె వెంకటేశ్వర్లు, ఆకుల చినచెన్నయ్య, శెట్టిపల్లి నరసింహారావు, పసుమర్తి బుజ్జి, పగడాల చెన్నకేశవరావు, చింతకాయల ఆదినారాయణ, వెంకటేశ్వర్లు, యల్లయ్య, శ్రీరాం కాశిబాబు, లక్ష్మీనారాయణ, విజయ్ పాల్గొన్నారు.

● వెల్దుర్తి: వెల్దుర్తి మండలంలో జరిగిన కార్యక్రమంలో కార్యక్రమంలో బత్తుల ఏడుకొండలు, బీరవల్లి అక్కిరెడ్డి, బోయిన చిన లింగయ్య, షేక్ మహబూబ్‌బాషా, షేక్ చాంద్, పులివర్తి బసవాచారి, బూసి ప్రకాష్‌నాయుడు, షేక్ ఇమాంస, గంగనబోయిన వెంకటేశ్వర్లు, చెన్నయ్య, పచ్చిపాల రాజేష్, గంగనబోయిన కోటయ్య, పలుకూరి నాగేశ్వరరావు, నక్కా అంజి తదితరులు పాల్గొన్నారు.

● కారంపూడి మండలంలో జరిగిన కార్యక్రమంలో పలిశెట్టి రాఘవ, జక్కా నరసింహారావు, కొండ, తోట నరసింహారావు, తెలుగు మహిళా అధ్యక్షురాలు నాగలక్ష్మిరెడ్డి, శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ నాగుల్‌నాయక్, ఎస్‌పీఆర్ కృష్ణ, పూర్ణచంద్రరావు, షేక్ మోదీన్‌షా, మహేష్, జానీబాషా, నన్నేసా తదితరులు పాల్గొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో జనసేన నియోజకవర్గ సమన్వయకర్త బూసా రామాంజనేయులు, ఉన్నం లక్ష్మీనారాయణ, పట్టణ అధ్యక్షుడు బొమ్మిన శేషగిరి, దొడ్డ వెంకటనారాయణ, నర్సింగ నాగేశ్వరరావు, సైదయ్య, చప్పిడి తేజ, ఎంపీడీవో గంటా శ్రీనివాసరెడ్డి, కూరాకుల సుబ్బారావు, మల్లయ్య పాల్గొన్నారు.

● రెంటచింతల: రెంటచింతల మండలంలో జరిగిన వేడుకల్లో టీడీపీ సీనియర్ నేత గొంటు ఆదిరెడ్డి, టౌన్ అధ్యక్షుడు ఎం.రాజారెడ్డి, రాజ్‌కుమార్, శివయ్య, ఐజాక్, పెద సామ్యేల్, ఎనిగండ్ల అప్పయ్య, మారాసు శ్రీను, కోటేశ్వరరావు, సర్పంచ్‌లు మండలపు విజయలక్ష్మి, గొట్టం ప్రమీలా, శౌంతిరెడ్డి నాగమ్మ, తుఫాన్‌రెడ్డి, కోటిరెడ్డి, సైదయ్య, బ్రహ్మారెడ్డి, పాల్గొన్నారు.

● గురజాలటౌన్: గురజాల మండలంలో జరిగిన కార్యక్రమంలో తన్నేటి పున్నయ్య, చాగంటి బ్రహ్మయ్య, షేక్ షరీఫ్, కావూరి శంకర్, రామారావు, గూడూరు జానకిరామ్, ఎంపీడీవో గౌసియా బేగం పాల్గొన్నారు.

ఘనంగా ఎన్‌టీఆర్ జయంతి వేడుకలు



పెదకూరపాడులో మాట్లాడుతున్న టీడీపీ మండల అధ్యక్షుడు రమేష్



ఎన్టీఆర్‌కు నివాళులర్పిస్తున్న తహసీల్దార్ డానియేలు, రెవెన్యూ సిబ్బంది

అమరావతి, మే 28(ఆంధ్రజ్యోతి): టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్టీ రామారావు జయంతి వేడుకలను మండల గ్రామాలలో పార్టీ నాయకులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సిబ్బంది నివాళులు అర్పించారు. మండలంలో ఎన్టీఆర్‌కు నివాళులర్పించారు.

● బెల్లంకొండ: మండల గ్రామాల్లో ఎన్టీఆర్ జయంతి వేడుకల్లో సర్పంచ్ ఓర్సు ప్రసాదరావు, ఓర్సు ఏడుకొండలు, సింగారెడ్డి బ్రహ్మారెడ్డి, బత్తుల వెంకటరావు, సిద్దల రాజేష్ తదితరులు పాల్గొన్నారు. గ్రామంలో ఎన్‌టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించి రోగులకు మందులు పంపిణీ చేశామని టీడీపీ నేతలు తెలిపారు.

● క్రోసూరు: స్వర్గీయ ఎన్టీఆర్ జయంతిని క్రోసూరు మండలంలోఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ కాంద్రు కాశయ్య దుద్దుల యోహాన్, నీలం రామారావు, కొడవటి కిషోర్, అనుమాల పూర్ణచంద్రరావు, ఊరే రోశయ్య, తాళ్ళూరి వాసు, చావా మురళీ, వాసిరెడ్డి వెంకటరావు, చావా నాగేశ్వరరావు, కొండవీటి శ్రీనివాసరావు, చెరుకూరి నాగేశ్వరరావు, పిల్లకతువుల రామయ్య, తోక వెంకటరావు, డొడ్లేరులో దాచేపల్లి చందు, విష్ణుమూర్తి, బత్తుల హనుమంతరావు, ఏపూరి రామకోటేశ్వరరావు, కంచేటి నరసింహారావు పాల్గొన్నారు.

● పెద్దకూరపాడు: పెద్దకూరపాడు మండలంలో జరిగిన కార్యక్రమంలో టీడీపీ నాయకులు భాష్యం నరసయ్య, అర్థిమల్ల రమేష్, డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ వడ్లమూడి అప్పారావు, మాజీ ఎంపీపీలు బెల్లంకొండ రామగోపాలరావు, గల్లా బాబురావు,టిడిపి డాక్టర్ సెల్ జిల్లా కార్యదర్శి డాక్టర్ గుడిపూడి చిన్నరాజు, షేక్ ముంతాజ్, మద్దినేని వెంకట సత్యనారాయణ, ఏటుకూరి బ్రహ్మయ్య, గల్లా శివ, అండ్ర ప్రసాద్, చెన్నుపాటి బుల్లిబాబు, జాగర్లమూడి రఘు, ఏటుకూరి బ్రహ్మయ్య షేక్ ముంతాజ్, షేక్ మస్తాన్ షరీఫ్, షేక్ దిలీప్ పాల్గొన్నారు. గుంటూరులోని ఎమ్మెల్యే కార్యాలయంలో కార్యక్రమంలో పార్టీ నాయకులు భాష్యం శంకర్, కొండవీటి శివప్రసాద్, గుడిసె స్టాలిన్ నరేష్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

రేషన్ డీలర్లు సమయ పాలన పాటించాలి

బెల్లంకొండ, మే 28(ఆంధ్రజ్యోతి): జూన్ 1వ తేదీ నుంచి రేషన్‌డీలర్లు సమయపాలన పాటించాలని తహసీల్దార్ అస్రిపున్నీసా బేగం పేర్కొన్నారు. బుధవారం తన కార్యాలయంలో మండలంలోని రేషన్ డీలర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. జూన్ 1 నుంచి రేషన్ షాపుల వద్దనే సరుకులు పంపిణీ చేయాలని సూచించారు. డీలర్లు ఉదయం 8 గంటల నుంచి 12 వరకు, సాయంత్రం 4నుంచి రాత్రి 8 గంటల వరకు షాపుల వద్ద ఉండి సరుకులు పంపిణీ చేయాలన్నారు.

1 నుండి రేషన్ దుకాణాల వద్ద రేషన్ పంపిణీ చేయాలి

అమరావతి, మే 28(ఆంధ్రజ్యోతి): జూన్ 1వ తేదీ నుండి రేషన్ దుకాణాల వద్ద లబ్దిదారులకు రేషన్ పంపిణీ చేయాలని తహసీల్దార్ డానియేలు ఆదేశించారు. బుధవారం మండలంలోని రేషన్ డీలర్లకు ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేసి ఆదేశాలు జారీ చేశారు.

● క్రోసూరు, మే 28 (ఆంధ్రజ్యోతి): జూన్ 1వ తేదీ నుంచి రేషన్ డీలర్ల వ్యవస్థను ప్రభుత్వం పునరుద్ధరించటంతో హర్షం వ్యక్తం చేస్తూ రేషన్‌డీలర్లు బుధవారం క్రోసూరులో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు మాదాసు సంజీవరావు, నాయకులు కొండవీటి లక్ష్మయ్య, దాడి హరిబాబు, కొమ్మినేని సతీష్, అనంతవరం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి నిర్ణయంపై ఆర్యవైశ్యుల హర్షం

రెంటచింతల, మే 28 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ శైవక్షేత్రం సత్రశాల ట్రస్ట్‌బోర్డు చైర్మన్‌గా ఆర్యవైశ్య వర్గానికి చెందిన గుండా వెంకట శివయ్యను నియమించడం పట్ల మండల ఆర్యవైశ్య సంఘ నేతలు హర్షం వ్యక్తం చేశారు. ఆలయాల నిర్మాణం, పునర్నిర్మాణంలో ఆర్యవైశ్యులు ఎల్లప్పుడు ముందుంటారని వారు పేర్కొన్నారు. ఎమ్మెల్యే చొరవకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రకటన విడుదల చేసిన వారిలో నాళం సోదరులు, ఏచూరి వెంకట సైదయ్య, వాసవి ఆలయ చైర్మన్ కట్టమూరి వెంకట నాగేశ్వరరావు, గుండా రామ్మూర్తి, దేవరశెట్టి వెంకట నర్సయ్య, కొత్త గోపాలరావు, అంజి, పెరుమాళ్ల టాటారావు, ఏచూరి నరసింహారావు, కొండలు, దుష్యంత్, నాళం కిషోర్, గుండా మల్లిఖార్జున, ఆదిశంకర్, రాఘవ, గణేష్, మండవ రామారావు, పొట్టిమూర్తి రాంబాబు, గంధం హనుమంతరావు, మనిగండ్ల మల్లి, వెంకట రాధాకృష, మెహర్ ఉన్నారు.

క్రోసూరులో భగ్న ప్రేమికుడి ఆత్మహత్య

క్రోసూరు, మే 28 (ఆంధ్రజ్యోతి): ప్రేమించిన యువతితో ఆమె తల్లిదండ్రులు పెళ్ళికి నిరాకరించారన్న మనస్థాపంతో యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన క్రోసూరులో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం అచ్చంపేట మండలం చింతపల్లి గ్రామానికి చెందిన గుమ్మడిదల వెంకటసురేష్(25) అదే గ్రామానికి చెందిన యువతిని ప్రేమించాడు. ఐతే ఆమె తల్లిదండ్రులు ఇతనితో పెళ్ళిని ఒప్పుకోలేదు. ఈ క్రమంలో బుధవారం క్రోసూరు వచ్చిన వెంకటసురేష్ మార్కెట్‌యార్డు సమీపంలోని మద్యం దుకాణంలో మందు తాగాడు. స్థానికులు విషయాన్ని ఫోన్‌చేసి బంధువులకు తెలిపారు. వారు క్రోసూరు వచ్చి అపస్మారక స్థితిలో ఉన్న వెంకటసురేష్‌ను సత్తెనపల్లి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా ఆస్పత్రిలో మరణించాడు. క్రోసూరు ఎస్‌ఐ పీ రవిబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మహానాడులో ఉత్సాహంగా నియోజకవర్గ నేతలు



మహానాడు బుక్‌స్టాల్ వద్ద ఎన్‌టీఆర్ చరిత్ర పుస్తకాన్ని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావుకు అందజేస్తున్న బుక్‌స్టాల్ నిర్వాహకులు

పిడుగురాళ్ల, మే 28(ఆంధ్రజ్యోతి): కడప సమీపంలో జరుగుతున్న మహానాడు వేడుకల్లో గురజాల నియోజకవర్గ పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొన్నాయి. ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు నియోజకవర్గంలోని పలు మండలాల నాయకులతో మహానాడులో పాల్గొన్నారు. బుక్‌స్టాల్‌లో ఎన్‌టీఆర్ జీవిత చరిత్ర పుస్తకాలను కొనుగోలు చేసి పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే అందజేశారు. మహానాడు వద్ద ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో పిడుగురాళ్లకు చెందిన పార్టీ నాయకులు రక్తదానం చేశారు. ఎమ్మెల్యే యరపతినేని వెంట కంచేటి శివ, నాగార్జునసాగర్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ పులుకూరి కాంతారావు, యరపతినేని నిఖిల్, వడ్డవల్లి సర్వేశ్వరరావు, దామరచర్ల హనుమంతరావు, దియ్యా శ్రీనివాసరావు, వికాస్ వెంకట్రామయ్య, నల్లపాటి శ్రీను, నర్రా సాంబశివరావు, కనిగిరి శ్రీను, కూరపాటి హనుమంతరావు, యడ్లపల్లి నారాయణ, గండికోట వెంకటేశ్వర్లు, యడ్లపల్లి శివ ఉన్నారు.

అన్నదానానికి విరాళం

పిడుగురాళ్లకి చెందిన టీడీపీ నాయకులు దియ్యా శ్రీనివాసరావు, కొమ్మినేని రామచంద్రరావులు మహానాడు సందర్భంగా బ్రహ్మంగారి మఠం సందర్శించి రూ.10,116 పల్నాడు అన్నదాన సత్రం కమిటీ చైర్మన్‌కు అందజేశారు. మూడు రోజులుగా గురజాల నియోజకవర్గ పార్టీ శ్రేణులకు అన్నదాన సత్రంలో వసతి, భోజన సదుపాయాలు ఏర్పాటుచేయడం సంతోషదాయకమని శ్రీనివాసరావు తెలిపారు.

● దాచేపల్లి, మే 28(ఆంధ్రజ్యోతి): మహానాడులో భాగంగా కడపలో ఎమ్మెల్యే యరపతినేనిని దాచేపల్లి టీడీపీ నేతలు కలిశారు. మహానాడుకు గురజాల నియోజకవర్గం నలుమూలల నుంచి కార్యకర్తలు కడపకు చేరుకున్నారు. వారిలో తంగెళ్ళ శ్రీనివాసరావు, కూరాకుల నాగేశ్వరరావు, మాధవి, అహ్మద, అక్కినపల్లి బాలయ్య, వేముల వినోద్‌రెడ్డి, బొమ్మిరెడ్డి నారాయణ, తోట వెంకటేశ్వర్లు, వేముల కృష్ణ, మామిడి చంద్రం, పూర్ణ, సోం ప్రసాదు, జంగిలి వెంకట్రామయ్య, పగడాల భాస్కరరావు, వేముల తిరుమలకుమార్, పోలే రామారావు, పురంశెట్టి పరంజ్యోతి, బాలాజీ నాయక్, సుంకర శ్రీను పాల్గొన్నారు.

ఎన్టీఆర్ స్ఫూర్తితో పనిచేద్దాం



రాజుపాలెం మండల పరిషత్ కార్యాలయం వద్ద కేక్ కట్ చేస్తున్న టీడీపీ నాయకులు



సత్తెనపల్లి: కేక్ కట్ చేస్తున్న టీడీపీ రాష్ట్ర నాయకుడు యెలినేడి రామస్వామి తదితరులు

సత్తెనపల్లి మే 28(ఆంధ్రజ్యోతి): ఎన్టీఆర్ స్ఫూర్తితో పనిచేద్దామని టీడీపీ రాష్ట్ర నాయకుడు యెలినేడి రామస్వామి అన్నారు. బుధవారం టీడీపీ ప్రజావేదికలో పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహానికి రామస్వామి, పార్టీ నేతలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం రామస్వామి కేకును కట్‌చేశారు. పట్టణంలోని వివిధ వార్డులలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహాలకు రామస్వామి, నాయకులు నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సయ్యద్ పెదకరిముల్లా, నూర్‌బాషా జానీబాబు, ఆతుకూరి నాగేశ్వరరావు, మస్తాన్‌వలి, కంబాల వెంకటేశ్వరరావు, దివ్వెల శ్రీను, బండారు నాగరాజు, కె.అబ్రహం, రాంబోబుడే, సయ్యద్ మాబు, పి.వెంకటేశ్వర్లు, కట్టా శంకరావు, పి.నరసింహారావు, అబ్దుల్లా, జి.స్టాన్లీ పాల్గొన్నారు.

● ముప్పాళ్ళ: ఎన్టీఆర్ జయంతిని మండలంలోని టీడీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాలలోని ఎన్టీఆర్ విగ్రహాలకు పార్టీ నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల పరిషత్ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల నాగేశ్వరరావు ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రత్నం, కార్యాలయం సిబ్బంది ఉన్నారు.

● రాజుపాలెం:ఎన్టీ రామారావు జయంతి వేడుకలు మండలంలోని పలు గ్రామాలలో ఘనంగా జరిగాయి. రాజుపాలెంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు పెమ్మా అంకమ్మరావు, సర్పంచ్ కుందూరు పేతురు, సకినాల వలరాజు, వాసా వెంకటేశ్వర్లు, జంగం రాజేశ్వరరావు, పి శ్రీను, కె.శ్రీను, డి.రామారావు, సకినాల ధర్మారావు, గంగారావు, మల్లి, వేణు ఉన్నారు.



సత్తెనపల్లిలోని సినిమా థియేటర్‌ను తనిఖీ చేసిన ఆర్డీవో రమణాకాంత్‌రెడ్డి, తహసీల్దార్ చక్రవర్తి

సినిమా థియేటర్ల తనిఖీ

సత్తెనపల్లి, మే 28(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని నాలుగు సినిమా థియేటర్లను ఆర్డీవో రమణాకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో తహసీల్దార్ చక్రవర్తి, అగ్నిమాపక సిబ్బంది బుధవారం తనిఖీ చేశారు. ఆయా థియేటర్లలో ప్రేక్షకులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. మరుగుదొడ్లు, మూత్రశాలలను పరిశీలించారు. థియేటర్లలో ఫ్యాన్‌లు, సీటింగ్, పార్కింగ్ సౌకర్యం, అగ్నిమాపక యంత్రాలు ఉన్నాయా? లేదా?, క్యాంటీన్‌లో ఆహార పదార్థాలను ఏ విధంగా అమ్ముతున్నారు? తదితర వాటిని పరిశీలించారు. ప్రభుత్వ నిబంధనలన్నింటినీ థియేటర్ల యజమానులు పాటించాలని, లేకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆర్డీవో హెచ్చరించారు.

మాచర్ల పట్టణంలో...

మాచర్లటౌన్, మే 28 (ఆంధ్రజ్యోతి): మాచర్ల పట్టణంలో సినిమా థియేటర్లను బుధవారం తహసీల్దార్ బందెల కిరణ్‌కుమార్ తనిఖీ చేశారు. లైసెన్సులు పరిశీలన, కూల్‌డ్రింక్స్, స్నాక్స్ వంటి తినుబండారాలను పరిశీలించారు. పట్టణంలోని రెండు థియేటర్లలో వసతులు పరిశీలించారు.



మహానాడు వేదికపై టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కనుమూరి బాజీ చౌదరి

బాజీచౌదరి రూ.5లక్షల విరాళం

సత్తెనపల్లి, మే 28(ఆంధ్రజ్యోతి): కడపలో జరుగుతున్న మహానాడులో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కనుమూరి బాజీచౌదరి పార్టీకి రూ.5లక్షల విరాళం చెక్కును పార్టీ అధ్యక్షుడు చంద్రబాబుకు అందించారు. చంద్రబాబు, బాజీ చౌదరిని అభినందించారు. నిస్వార్థంగా పార్టీ కోసం పనిచేస్తానని బాజీచౌదరి ముఖ్యమంత్రికి వివరించినట్లు తెలిపారు.



కడపలో జరుగుతున్న మహానాడులో మంత్రి లోకేశ్‌తో కలిసి మహానాడు వేదిక వద్దకు వెళుతున్న టీడీపీ నేత మన్నెం శివనాగమల్లేశ్వరరావు - సత్తెనపల్లి

కడప మహానాడులో పాల్గొన్న కారంపూడి టీడీపీ నేతలు

కారంపూడి, మే 28(ఆంధ్రజ్యోతి): కడప టీడీపీ మహానాడులో బుధవారం కారంపూడి పార్టీ నేతలు పాల్గొన్నారు. వీరిలో టీడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి పంగులూరి పుల్లయ్య, జిల్లా అధికార ప్రతినిధి గోళ్ల సురేష్ యాదవ్, మండల మాజీ అధ్యక్షుడు చప్పిడి రాము, కటికల బాలకృష్ణ, తండ మస్తాన్‌జాని, బొల్నేడి కోటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

గురజాల నుంచి తరలివెళ్లిన నేతలు

గురజాలటౌన్, మే 28 (ఆంధ్రజ్యోతి): గురజాల పట్టణం నుంచి మహానాడుకు టీడీపీ నేతలు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. వీరిలో టీడీపీ మండల అధ్యక్షుడు జమ్మిగుంపుల లక్ష్మీనారాయణ, పట్టణ అధ్యక్షుడు అడపా శ్రీనివాసరావు, నేలవల్లి బొల్లయ్య, నవులూరి శ్రీరామ్మూర్తి, శరమాల హనుమంతరావు, శివనాగేంద్రం, నజిమూన్ తదితరులు ఉన్నారు.

31న శ్రీరామ ఐటీఐలో జాబ్‌మేళా

అమరావతి, మే 28(ఆంధ్రజ్యోతి): ఈనెల 31న స్థానిక శ్రీరామ ఐటీఐ కళాశాలలో ఐటీఐ పూర్తి చేసిన నిరుద్యోగులకు జాబ్‌మేలా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ నంబూరు బుజ్జిబాబు తెలిపారు. జాబ్‌మేళాలో వరుణ్‌మోటర్స్, మహీంద్రా పవర్ జనరేటర్స్, కోల్గేట్, అపోలా టైర్స్, తదితర కంపెనీలు పాల్గొని ఇంటర్వ్యూలు నిర్వహించి జాబ్‌లకు ఎంపిక చేస్తాయని తెలిపారు. ఎంపికైన వారికి రూ.14వేల నుండి రూ.16వేల వరకు జీతం ఉంటుందని తెలిపారు. 31న ఉదయం 9గంటలకు జరిగే జాబ్‌మేళాలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరు పాల్గొనాలని బుజ్జిబాబు కోరారు.

సంజన మృతదేహంతో పోలీసుస్టేషన్ వద్ద నిరసన

బెల్లంకొండ, మే 28(ఆంధ్రజ్యోతి): ఈనెల 27న జరిగిన రోడ్డుప్రమాదంలో మండలంలోని న్యూచిట్యాలకు చెందిన ఆడావత్ సంజన బాయి(14) మృతి చెందిన విషయం తెలిసిందే. బుధవారం సత్తెనపల్లి ప్రభుత్వ ఆస్పత్రిలో సంజనాబాయి మృత దేహానికి పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం ఆమె కుటుంబసభ్యులు, వందలాది గ్రామస్తులు మృతదేహాన్ని పోలీసు స్టేషన్‌కు తీసుకువెళ్ళి తమకు న్యాయం చేయాలని గంటపాటు ధర్నా చేశారు. అనంతరం బెల్లంకొండ మెయిన్ రోడ్డుపై ధర్నా చేశారు. ఎస్‌ఐ ప్రవీణ్‌కుమార్ ఇరు వర్గీయులను పిలిపించి చర్చించిన అనంతరం కుటుంబ సభ్యులకు న్యాయం చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వటంతో ధర్నా విరమించారు.



వాయిస్ ఆఫ్ నారా లోకేశ్ పుస్తకావిష్కరణ



వాయిస్ ఆఫ్ నారా లోకేశ్ బుక్ చూస్తున్న అచ్చెన్నాయుడు



వేదికపై ఎమ్మెల్యే ఆర్.మాధవి. పొలిట్‌బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి



రక్తదానం చేసిన వారికి షీల్డు అందిస్తున్న దృశ్యం





మహానాడులో ప్రత్యేక ఆకర్షణ ఎన్టీఆర్ వేషధారి...





పసుపు జాతర

రాయలసీమ నడిబొడ్డున ఉన్న కడపగడపలో టీడీపీ నిర్వహిస్తున్న మహానాడు జనజాతరను తలపిస్తోంది. రెండోరోజు బుధవారం సైతం వేలాదిగా తరలివచ్చిన కార్యకర్తలు, అభిమానులతో సందడి నెలకొంది. వందల కిలోమీటర్ల నుంచి యువకులు సైకిళ్లపై వచ్చి టీడీపీపై తమ అభిమానం చాటుకున్నారు. యువతులు, మహిళలు పసుపుచీరలు, పచ్చ తలపాగాలతో సందడి చేశారు. దాదాపు లక్షమందికి భోజన ఏర్పాట్లు చేశారు. 'ఆహా ఏమి రుచి.. తినరా మైమరచి' అంటూ అందరూ భోజనాలను ఆస్వాదించారు. టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ జయంతి సందర్భంగా పలువురు రక్తదానం చేశారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ 'యువగళం'పాదయాత్ర అనుభవాలతో తీసుకొచ్చిన 'వాయిస్ ఆఫ్ నారా లోకేశ్' పుస్తకాన్ని నారా చంద్రబాబు ఆవిష్కరించడంతో కార్యకర్తలు కేరింతలు కొట్టారు. కడప నగరం వేలాదిగా తరలివచ్చిన కార్యకర్తలు, వాహనాలతో కిటకిటలాడింది. మధ్యాహ్నం భోజన విరామ సమయంలో ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.





మంత్రి సవిత ఆధ్వర్యంలో అనంతపురం నుంచి సైకిళ్లపై వచ్చిన కార్యకర్తలు







నోరూరించే వంటలు రెడీ...



మహానాడు ప్రాంగణం వద్ద వాహనాల రద్దీ



అనంతపురం నుంచి సైకిల్ ర్యాలీగా వచ్చిన వారితో మహిళలు



మేము విజిలేస్తే...



కార్యకర్తల ఉత్సాహం..



రక్తదానం చేస్తున్న కార్యకర్తలు



పోలీసు తనిఖీలు

సీటీ శాఖలో.. బదిలీల సందడి

- మార్గదర్శకాల కోసం ఉద్యోగుల ఎదురుచూపులు
- వైసీపీ హయాంలో సంస్కరణల పేరుతో అడ్డగోలు విభజన
- బదిలీలతోనైనా న్యాయం జరుగుతుందని నమ్మకం
- పదోన్నతులపై ఉద్యోగుల ఆశలు

వాణిజ్యపన్నులశాఖ కార్యాలయం



గుంటూరు, మే 28(ఆంధ్రజ్యోతి): కమర్షి యల్ టాక్స్ (సీటీ) శాఖలో ఉద్యోగుల బదిలీల సందడి ప్రారంభమైంది. పరిపాలనా సౌలభ్యంలో భాగంగా ఉద్యోగుల బదిలీలకు సంబంధించి ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిన విషయం తెలిసిందే. బదిలీలపై నిషేధం ఎత్తివేస్తూ ఇప్పటికే ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో భాగంగా వాణిజ్యపన్నులశాఖలో ఉద్యోగుల బదిలీలకు సంబంధించి ప్రత్యేక మార్గదర్శకాలు జారీ చేయాల్సి ఉంది. జూన్ రెండో తేదీ నాటికి ఉద్యోగుల బదిలీల ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉంది. కాగా బదిలీల గడువు సమీపిస్తున్న నేపథ్యంలో నేటికీ మార్గదర్శకాలు విడుదల కాకపోవటంపై ఉద్యోగులు ఎదురుచూస్తున్నారు. సీటీశాఖకు సంబంధించి ప్రత్యేక మార్గదర్శకాలకు అనుగుణంగా బదిలీలు జరగనున్నాయి. కాగా గత వైసీపీ ప్రభుత్వ హయాంలో సీటీ శాఖలో సంస్కరణల పేరుతో అడ్డగోలుగా ఉద్యోగులను విభజించారు. రాష్ట్రంలో రీజనల్ కార్యాలయాల పేరుతో విశాఖపట్నం, తిరుపతి, విజయవాడ కేంద్రాలుగా ఏర్పాటు చేశారు. ఆయా కార్యాలయాలకు గుంటూరు జోన్‌పరిధిలోని ఉద్యోగులను కేటాయించారు. ఫలితంగా గుంటూరు జోన్ పరిధిలోని గుంటూరు-1, 2 డివిజన్లతో పాటు ఒంగోలు, నెల్లూరు డివిజన్‌లలోని పలువురు ఉద్యోగులు ఏకంగా జిల్లాలు దాటి బదిలీపై వెళ్ళాల్సి వచ్చింది. తాజా బదిలీల్లోనైనా ఆర్‌వో కార్యాల యాలకు వెళ్లిన ఉద్యో గులు తిరిగి సొంత డివిజన్‌లకు రావచ్చన్న ఆశల్లో ఉన్నారు. బదిలీల్లో తమకు కోరుకున్న స్థానాలకు వచ్చేందుకు ఉద్యోగులు విశ్వప్రయత్నాల్లో ఉన్నారు. మార్గదర్శ కాల కోసం ఉద్యోగులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే గుంటూరు జోన్‌పరిధిలో నాలుగు డీసీటీవో పోస్టులు ఖాళీగా ఉన్నాయని చెబుతున్నారు. 11 జీఎస్‌టీవో పోస్టులకు సంబంధించి పదోన్నతులు కల్పించాల్సి ఉందని తెలిపారు. బదిలీలపై ఆర్‌వో కార్యాలయాల నుంచి, ఇతర డివిజన్‌ల నుంచి అర్హులైన జీఎస్‌టీవోలు రావాల్సి ఉండగా, మరో ఐదుగురికి పదోన్నతి కల్పించాల్సి ఉంటుందని చెబుతున్నారు.

పదోన్నతులపై ఉద్యోగుల్లో ఆశలు

గుంటూరు జోన్ పరిధిలో ఖాళీగా ఉన్న డీసీటీవోలు, జీఎస్‌టీవోల పోస్టులకు పదోన్నతులపై ఉద్యోగులు ఆశలు పెట్టుకున్నారు. గతంలో గుంటూరు జోన్ నోడల్ జాయింట్ కమిషనర్‌గా ఓంకా ర్‌రెడ్డి హయాంలో దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగులను భారీగా పూర్తి చేశారు. అప్పటి నుంచి నేటి వరకు పదోన్నతుల ఊసే లేదని ఉద్యోగులు గుర్తుచేస్తున్నారు. జోన్ పరిధిలో అర్హులైన ఉద్యోగులకు పదోన్నతులు కల్పిస్తారా.. లేదా అన్న ఆందోళన ఉద్యోగుల్లో వ్యక్తమవుతోంది. కూటమి ప్రభుత్వంలోనైనా తమకు న్యాయం జరుగుతుందని ఆశలు పెట్టుకున్నారు. ముందు పదోన్న తులా... లేదా బదిలీలా అని అర్హులైన ఉద్యోగులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

లోక్ అదాలత్‌లో కేసులు పరిష్కరించండి

● జిల్లా జడ్జి కల్యాణ చక్రవర్తి



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా జడ్జి సాయి కల్యాణ చక్రవర్తి

గుంటూరు(లీగల్), మే 28(ఆంధ్రజ్యోతి): జూలై 5న జరగబోవు లోక్ అదాలత్‌లో మోటార్ వెహికల్ ఆక్సిడెంట్, ఫైనాన్స్ కంపెనీల కేసులు ఎక్కువ సంఖ్యలో పరిష్కరించడానికి కృషి చేయాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి బీ సాయి కల్యాణ్ చక్రవర్తి సూచించారు. బుధవారం ఆయన తన తోటి అదనపు జిల్లా జడ్జిలతో కలిసి ఇన్సూరెన్స్, ఫైనాన్స్ కంపెనీల అధికారులు, కంపెనీ న్యాయవాదు లతో సమావేశం నిర్వహించారు. వివిధ సంస్థల ప్రతినిధులతో మాట్లాడి వారి సహకారంతో కేసుల సత్వర పరిష్కారానికి తీసు కోవలసిన చర్యల గురించి వివరించారు. ఈ సమావేశంలో అదన పు జిల్లా జడ్జిలు వి.ఎ.ఎల్.సత్యవతి, జీ చక్రపాణి, రుద్రపాటి శరత్ బాబు, కే నీలిమ, సీహెచ్‌వీఎస్ శ్రీనివాసరావు , షమీ పర్వీన్ సుల్తానా బేగం, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సయ్యద్ జియావుద్దీన్, గుంటూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వై సూర్యనారాయణతో పాటు పలు ఇన్సూరెన్స్ కంపెనీల అధికారులు న్యాయవాదులు పాల్గొన్నారు.

9 లక్షల మందికి యోగాపై అవగాహనే లక్ష్యం

◆ యోగాంధ్ర-2025లో ఇన్‌చార్జి కలెక్టర్ భార్గవతేజ ◆ ఉండవల్లి గుహల వద్ద ఆసనాలు



యోగాసనాలు వేస్తున్న ఇన్‌చార్జి కలెక్టర్ భార్గవతేజ, చిల్లపల్లి, అధికారులు

తాడేపల్లి (ఉండవల్లి), మే 28 (ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు యోగాంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని గుంటూరు జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ భార్గవతేజ అన్నారు. తాడేపల్లి మండలం లోని ప్రపంచ ప్రఖ్యాత ఉండవల్లి గుహలవద్ద బుధవారం నిర్వ హించిన యోగాంధ్ర కార్యక్రమాన్ని జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ భార్గవ తేజ, ఏపీఎంఎస్ఐడీసీ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావులు పతంజలి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి.. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. యోగా శిక్షకులు అందరితో యోగా చేయించారు. ఈ సందర్భంగా భార్గవతేజ మా ట్లాడుతూ జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్క రించుకుని రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్ర 2025 ద్వారా రాష్ట్ర ప్రజల కు మే 21 నుంచి జూన్ 21వరకు అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం చేపట్టిందన్నారు. ఇందులో భాగంగా ఉండవల్లి గుహ ల వద్ద ఐదు వందల మందితో యోగా కార్యక్రమం నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రంలో ఉన్న పర్యాటక ఆధ్యాత్మిక ప్రదేశాలకు గుర్తింపు తీసుకురావడమే యోగాంధ్ర 2025 ముఖ్య ఉద్దేశ్యమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రెండు కోట్ల మందికి యోగాపై అవగాహన కల్పించడం సీఎం చంద్రబాబు ఉద్దేశ్య మన్నారు. జిల్లా వ్యాప్తంగా గ్రామ, మండల జిల్లా స్థాయిలో 9 లక్షల మందికి యోగాపై అవగాహన కల్పించాలనేది లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఏపీఎంఎస్ఐడీసీ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ మానవుని దైనందిన జీవితంలో పని ఒత్తిడి, మానసిక ఒత్తిడి, ఆర్థిక పరమైన సమస్యల ఒత్తిడి అనేది సర్వసాధారణంగా మారిపోయిందని, ఈ పరిస్థితుల్లో రోజూ ఒక అర్ధగంట యోగా చేయడం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెప్మా పీడీ విజయలక్ష్మి, డీఎంహెచ్‌వో డాక్టర్ విజయలక్ష్మి, జిల్లా టూరిజం ఆఫీసర్ శ్రీరమ్య, ఆయుష్ శాఖ అధికారి డాక్టర్ అనిత, ఎంటీఎంసీ కమిషనర్ అలీం బాషా, అసిస్టెంట్ కమిషనర్ జీ శ్రీనివాసరావు, డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్, తాడేపల్లి తహశీల్దార్ డీ సీతారామ య్య, ఏఈలు, డీఈలు, సర్వేయర్లు సచివాలయ సిబ్బంది, వివిధ కాలేజీల విద్యార్థులు, యోగా ట్రైనర్లు, ఎన్‌డీఏ కూటమి నేతలు, ప్రజలు భారీగా పాల్గొన్నారు.

సంచలన కేసు.. సీఐతో విచారణా?


జంట హత్యలపై దర్యాప్తులో అధికారుల తీరుపై సందేహాలు

మాచర్లటౌన్, మే 28 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో అత్యంత సమస్యాత్మకమైన మాచర్ల నియోజకవర్గంలోని వెల్దుర్తి మండలం గుండ్లపాడులో జరిగిన జంట హత్యల కేసు రాష్ట్రంలో సంచలనం రేకెత్తించింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలు గడిచేలోపే టీడీపీకి చెందిన ఇరువురు నేతలను అత్యంత పాశావికంగా హత్య చేయడం గమనార్హం. ఈ హత్య విచారణ సీఐ, ఎస్ స్థాయి వ్యక్తులతో కొనసాగిస్తున్నారు. జంట హత్యలు ఈనెల 24వ తేదీ సాయంత్రం బైకుపై వెళ్తున్న టీడీపీ నేతలు జెవిశెట్టి వెంకటేశ్వర్లు అలియాస్ మొద్దయ్య, అతని సోదరుడు కోటేశ్వరరావులను పథకం ప్రకారం ప్రస్తుతం ఇదే పార్టీలో ఉన్న ప్రత్యర్థులు రెక్కీ నిర్వహించి పక్కా సమాచారంతో బోదలవీడు గ్రామ శివారులో స్కార్పియో వాహనంతో ఢీకొట్టించి పడిపోయిన పిదప బండరాళ్లతో మోది హత్య చేసి పారిపోయారు. ఈ సంఘటనపై ఇటు అధి కార పార్టీ ముఖ్యమంత్రి, అటు ప్రతిపక్ష పార్టీ మాజీ ముఖ్యమంత్రి జోక్యం చేసుకున్నారు. రాజకీయంగా ప్రకంపనలు సృష్టించిన ఈ కేసు విచారణ కిందిస్థాయి అధికారులకిచ్చి దర్యాప్తు చేపిస్తున్నారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పలు కేసుల్లో...

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇటీవల ఒంగోలులో టీడీపీకి చెందిన ముప్పవరపు వీరయ్యచౌదరి హత్య కేసు సంచలనం కలిగించింది. ఆర్థిక, రాజకీయ కారణాలతో జరిగిన ఈ హత్య మూలాలను, దోషులను పట్టుకునేందుకు డీఎస్పీ స్థాయి అధికారితో విచారణ జరిపించి నిగ్గు తేల్చారు. అలాగే నెల్లూరు జిల్లాలో ఫైనాన్షియల్ సెటిల్‌మెంట్‌లో జరిగిన ఓ హత్య కేసు మిస్టరీని చేధించేందుకు డీఎస్పీ స్థాయి అధికారిణి నియమించారు. అలాగే నరసరావుపేటలో సాయిసాధన చిట్‌ఫండ్ కంపెనీ కుంభకోణంలో సీఐడీ పర్యవేక్షణకు ప్రత్యేక దర్యాప్తు బృంద అధికారిగా డీఎస్పీ స్థాయి అధికారిణి నియమించారు. కానీ మాచర్ల నియోజకవర్గంలో జరిగిన జంట హత్యల కేసులో విచారణ కిందిస్థాయి అధికారులకిచ్చి జరిపించడంపై పల్నాడు ప్రజలు పెదవి విరుస్తున్నారు. కేసును త్వరితగతిన విచారణ జరిపి దోషులను పట్టుకొని చట్టం ముందు నిలబెట్టాలని పల్నాడు ప్రజలు కోరుతున్నారు.

జిల్లా వినియోగదారుల కమిషన్ ప్రెసిడెంట్‌గా విజయలక్ష్మి



గుంటూరు(లీగల్), మే 28(ఆంధ్రజ్యోతి): జిల్లా వినియోగదారుల కమిషన్ ప్రెసిడెంట్‌గా కుమ్మమూరు విజయలక్ష్మి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా వినియోగదారుల కమిషన్ ప్రెసిడెంట్‌గా పని చేస్తున్న సునీత నియామకం నిబంధనలకు విరుద్ధంగా జరిగిందని హైకోర్టు రద్దు చేయడంతో ఆమె స్థానంలో ప్రస్తుతం కమిషన్ సభ్యురాలుగా 2022 ఫిబ్రవరి 22 నుంచి పనిచేస్తున్న విజయలక్ష్మికి అఫీషియేట్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు అప్పగించారు. నాగార్జున యూనివర్సిటీలో బీకాం డిగ్రీ చదివిన ఆమె కర్ణాటకలోని గుల్బర్గా యూనివర్సిటీలో 1991లో న్యాయ శాస్త్రంలో పట్టాపుచ్చుకున్నారు. 1992లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బార్ కౌన్సిల్‌లో న్యాయ వాదిగా నమోదై తన అన్న కుమ్మమూరు కృష్ణ కిషోర్‌తో కలిసి న్యాయవాదిగా గుంటూరు జిల్లా కోర్టులలో న్యాయవాదిగా పనిచేశారు. 22 ఫిబ్రవరి 2022 నుంచి జిల్లా కన్స్యూమర్ కమిషన్ సభ్యురాలిగా నియమితులై పనిచేస్తున్నారు.

అత్యాచార యత్నం కేసులో నిందితుడికి ఐదేళ్ల జైలు

పెదనందిపాడు, గుంటూరు, మే 28 (ఆంధ్రజ్యోతి): పెదనందిపాడులో వృద్ధురాలిపై అత్యాచార యత్నానికి పాల్పడిన కేసులో నిందితుడు పాలపర్తి మంజు (21)కు కోర్టు ఐదేళ్ళ జైలు... రూ.ఐదువేల జరిమానా విధించింది. వివరాల్లోకి వెళితే...... 2024 మార్చి నెలలో పెదనందిపాడులో ఒంటరిగా నివాసం ఉంటున్న 85 సంవత్సరాల వృద్ధురాలిపై తెల్లవారు జామున సుమారు 3.00 గంటల సమయంలో ఆమె నివాసం ఉంటున్న పూరి గుడిసెలోకి అదే గ్రామానికి చెందిన పాలపర్తి మంజు అనే అతను అక్రమంగా ప్రవేశించి ఆమెపై దాడి చేసి ఆమెను బలాత్కారం చేయబోయాడు. వృద్ధురాలు నిందితుడిని గట్టిగా నెట్టి పెద్దగా కేకలు వేయగా అతడు అక్కడ నుంచి తప్పించుకుని పారిపోయాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు జరిగిన ఘటనకు సంబంధించి అప్పటి పెదనందిపాడు ఎస్సై రాజ్ కుమార్ పలు సెక్షన్ల కింద అత్యాచార యత్నం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ కేసును సమగ్ర విచారణ జరిపి భౌతిక, సాంకేతిక ఆధారాలను "మహిళపై జరిగిన నేరాలను విచారించే 5వ అదనపు న్యాయస్థానం" వారికి సమర్పించగా కేసు పూర్వాపరాలు పరిశీలించిన న్యాయమూర్తి కే నీలిమా నిందితుడిని నేరస్తుడుగా నిర్ధారించి అతనికి ఐదు సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ. ఐదువేలు జరిమానా విధించారు. జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు నేరం జరిగిన కేవలం 15 నెలల్లోనే నిందితునికి శిక్షపడే విధంగా పోలీసులు కృషి చేసారన్నారు. నిందితుడికి శిక్షపడుటలో తమ వాదనలు వినిపించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ పల్లపు కృష్ణారావును, కేసుకు సంబంధించిన విచారణను ఎప్పటికప్పుడు పర్యవేక్షించిన సీఐ నరసింహారావును, ప్రస్తుత పెదనందిపాడు ఎస్సై మధుపవన్‌ను, కోర్టు కానిస్టేబుల్ షడ్రక్‌ను ఈ సందర్భంగా ఎస్పీ అభినందించారు.









పల్నాడు వార్తలు

◆ నరసరావుపేట ◆ వినుకొండ ◆ చిలకలూరిపేట

పొగాకు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

● రైతుల డిమాండ్ ● రెండో రోజు కొనసాగిన నిరసన దీక్షలు



ఐటీసీ కంపెనీ మేనేజరుకు వినతిపత్రం అందచేస్తున్న రైతు నాయకులు

చిలకలూరిపేట, మే 28 (ఆంధ్రజ్యోతి): ఐటీసీ వెంటనే బర్లీ పొగాకు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని, గిట్టుబాటు ధర ఇచ్చి ఆదుకోవాలని రైతు సంఘాల సమన్వయ సమితి ఐటీసీ మేనేజర్‌కు బుధవారం విజ్ఞప్తి చేసింది. స్థానిక ఎన్‌ఆర్‌టీ సెంటర్‌లోని ఐటీసీ ప్రధాన కార్యాలయం వద్ద రైతు సంఘాల సమన్వయ సమితి ఆధ్వర్యంలో ఉమ్మడి గుంటూరు ఉమ్మడి ప్రకాశం కర్నూలు జిల్లాల పొగాకు రైతులు రెండోరోజు దీక్ష ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా హాజరైన ముఖ్య అతిథి నల్లమడ రైతు సంఘం అధ్యక్షుడు డాక్టర్ కొల్లా రాజ మోహనరావు మాట్లాడుతూ నిరసన దీక్ష చేస్తున్న పొగాకు రైతుల వద్ద నుంచి పొగాకు కొనుగోలు చేసి రైతుల కన్నీళ్ళు తుడవాల్సిన బాధ్యత ఐటీసీదేనని అన్నారు. రైతు సంఘం జిల్లా నాయకులు నూతలపాటి కాళిదాసు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కంపెనీ మేనేజర్లతో మాట్లాడామని, త్వరలోనే పొగాకు కొంటారని రైతులకు ఫోన్ల ద్వారా సమాచారం ఇస్తున్నదని, ఇది నిజం కాదన్నారు. రైతు సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షుడు తాళ్లూరి బాబు రావు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఎం.రాధాకృష్ణ, చిలకలూరిపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రసాద్, న్యాయవాదులు ఈపూరి బ్రహ్మానందం, ఆర్.వెంకటేశ్వరరావు, ఎం.ఉపేంద్ర, మాదాసు భానుప్రసాద్‌లు పొగాకు రైతుల నిరసన దీక్షకు తమ మద్దతు తెలిపారు. అనంతరం ఐటీసీ డివిజన్ అసిస్టెంట్ మేనేజరుకు వినతి పత్రం ఇచ్చారు.



నరసరావుపేటలోని కాసు సెంట్రల్ గీతా మల్టీప్లెక్స్‌లో తనిఖీలు చేస్తున్న ఆర్డీవో మధులత

సినిమా థియేటర్లలో విస్తృత తనిఖీలు

నరసరావుపేట, మే 28 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఆదేశాల మేరకు పల్నాడు జిల్లాలోని సినిమా థియేటర్లలో రెవెన్యూ అధికారులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. థియేటర్ల నిర్వహణ, సౌకర్యాలు, ఆహార పదార్థాల నాణ్యత, ధరలు, టికెట్ ధరలు వంటి అంశాలను అధికారులు పరిశీలించారు. ఫైర్, ఫుడ్ సేఫ్టీ, శానిటేషన్‌ను తనిఖీ చేశారు. తినుబండాలు అధిక ధరలకు విక్రయించడాన్ని గుర్తించారు. నిబంధనల మేర థియేటర్ల నిర్వహణపై దర్యాప్తు చేస్తున్నారు. నరసరావుపేటలోని కాసు సెంట్రల్‌లోని మల్టీప్లెక్స్ లక్ష్మీ నరసింహ థియేటర్‌లో ఆర్డీవో మధులత నేతృత్వంలో తనిఖీలు జరిగాయి. సత్తెనపల్లి, మాచర్ల, పిడుగురాళ్ల, చిలకలూరిపేట, వినుకొండ పట్టణాల్లోని థియేటర్‌లలో రెవెన్యూ అధికారులు తనిఖీలు నిర్వహించారు. తనిఖీలు నిర్వహించడంపై ప్రేక్షకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. థియేటర్లలో సినిమా టిక్కెట్లు, తినుబండారాలు అధిక ధరల విక్రయాలపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. థియేటర్ల అంశంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీసుకున్న చర్యలను ప్రేక్షకులు స్వాగతిస్తున్నారు.

● చిలకలూరిపేట: పట్టణంలోని సినిమా థియేటర్లను చిలకలూరిపేట తహసీల్దార్ హుస్సేన్ బుధవారం తనిఖీలు చేశారు. మొత్తం పది థియేటర్లు ఉండగా తొలిరోజున 4 థియేటర్లలో తనిఖీలు జరిపినట్టు తహసీల్దార్ హుస్సేన్ తెలిపారు. ఈ సందర్భంగా లైసెన్స్ లేకుండా నడుపుతున్న ఒక థియేటర్‌ను తక్షణం మూసివేయాలని ఆయన ఆదేశించారు. కొన్ని థియేటర్లు మూతపడి ఉండగా మిగిలిన అన్ని థియేటర్లను గురువారం తనిఖీ చేస్తామని తహసీల్దార్ చెప్పారు.

● యడ్లపాడు, మే 28 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రమైన యడ్లపాడులోని జయలక్ష్మీ మూవీల్యాండ్‌ను తహసీల్దార్ విజయశ్రీ బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. థియేటర్ పరిసరాలతోపాటు ప్రాంగణంలోని క్యాంటీన్, టాయిలెట్స్, మహిళలు వేచి ఉండే గదిని పరిశీలించి వాటి మెరుగైన నిర్వహణకు చర్యలు చేపట్టాలని నిర్వాహకులకు సూచించారు. తనిఖీలలో ఆమె వెంట డీటీ అనూరాధ, ఆర్ఐ సుబ్బారావు, వీఆర్వో కేపీ చారి ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మహిళలకు గాయాలు

యడ్లపాడు, మే 28 (ఆంధ్రజ్యోతి): పదహారో నంబరు జాతీయరహదారిపై యడ్లపాడు మండలం బోయపాలెం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మహిళలు గాయపడ్డారు. ఎస్ఐ శివరామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. బాపట్ల జిల్లా యద్దనపూడి మండలం సూరవరపుపల్లి గ్రామానికి చెందిన ముత్యాల హరిణి, ముత్యాల సౌమ్యలు గుంటూరు నుంచి స్కూటీపై చిలకలూరిపేట వైపు వెళుతున్నారు. బోయపాలెం వద్ద ముందు వెళుతున్న కారు సర్వీసు రోడ్డులోకి వెళ్లేందుకు ఎడమవైపునకు తిప్పాడు. వెనుక వస్తున్న వీరి స్కూటీ కారును వెనుక నుంచి ఢీకొట్టింది. ఈ సంఘటనలో స్కూటీపై ప్రయాణిస్తున్న ఇద్దరు మహిళలు ఎగిరి రోడ్డు పక్కన ఫెన్సింగ్ సమీపంలో పడి తీవ్రంగా గాయపడ్డారు. ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. కాగా కారులో ప్రయాణిస్తున్న అతులూరి భార్గవికి కూడా స్వల్ప గాయాలయ్యాయి. వీరందరినీ 108 అంబులెన్స్‌లో గుంటూరులోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

పమిడిమర్రులో కార్డెన్ సెర్చ్

నరసరావుపేట రూరల్, మే 28, (ఆంధ్రజ్యోతి): నరసరావుపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పమిడిమర్రి గ్రామంలో బుధవారం తెల్లవారుజామున కార్డెన్ సెర్చ్ జరిగింది. నాటుసారా, గుట్కా నియంత్రణ కోసం అనుమానితులు, పాత కేసుల్లోని నిందితుల ఇళ్లలోచ పశువుల పాకలు, గడ్డివాములు, దుకాణాలు, బడ్డీకొట్లలో తనిఖీలు చేశారు. సరైన పత్రాలు లేని 63 ద్విచక్ర వాహనాలు, మూడు ఆటోలు, గొడ్డళ్లు, కర్రలు, పలుగులు తదితర మారణాయుధాలు స్వాధీనం చేసుకున్నారు. ఫుట్ పెట్రోలింగ్, గ్రామస్థులతో సమావేశాలు నిర్వహించి వివిధ అంశాలపై పోలీసులు అవగాహన కల్పించారు అక్రమ మద్యం జోలికి వెళితే చర్యలు తప్పవని హెచ్చరికలు జారీచేశారు. సత్ప్రవర్తనతో మెలగాలని పాత కేసుల్లో నిందితులకు సూచించారు. కార్యక్రమంలో సీఐలు పి.రామకృష్ణ, చరణ్, హైమారావు, ఎస్ఐలు కిశోర్, వంశీకృష్ణ, అశోక్, అనిల్, మణికృష్ణ, ఆర్ఐ యువరాజ్ పాల్గొన్నారు.

పసుమర్రులో టీడీపీ ఫ్లెక్సీల చించివేత

చిలకలూరిపేట, మే 28 (ఆంధ్రజ్యోతి): చిలకలూరిపేట మండలం పసుమర్రు గ్రామంలో టీడీపీ ఫ్లెక్సీలు చించివేశారు. ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు జన్మదినం సందర్భంగా ఆ గ్రామ టీడీపీ తరఫున, బూత్ కన్వీనర్ల తరఫున వేరువేరుగా ఫ్లెక్సీలను గ్రామ ప్రధాన సెంటర్లో మంగళవారం ఏర్పాటు చేశారు. బుధవారం ఉదయం ఆ రెండు ఫ్లెక్సీలను చించివేసినట్టు గుర్తించారు. గ్రామ టీడీపీ సీనియర్ నాయకులు షేక్ రఫీ ఈ సంఘటనపై చిలకలూరిపేట రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు గ్రామానికి వచ్చి విచారణ జరిపారు. గతంలో కూడా ఇటువంటి సంఘటన ఒకటి జరగటంతో ఈ విషయం గ్రామంలో చర్చనీయాంశంగా మారింది.

1న రేషన్ దుకాణాల్లో నిత్యవరాల పంపిణీ: తహసీల్దార్

రొంపిచర్ల, మే 28 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రేషన్ దుకాణాల వద్ద వచ్చే నెల 1వ తేదీ నుంచి నిత్యావసరాలు పంపిణీ చేయనున్నట్టు తహసీల్దార్ బండి నిర్మల బుధవారం తెలిపారు. ఎండీయూ వాహనాలను రాష్ట్ర ప్రభుత్వం నిలిపివేసిందన్నారు. కార్డుదారులు ఈ విషయాన్ని గమనించి రేషన్ దుకాణాల వద బియ్యం తీసుకోవాలన్నారు.





కొండవీడుకోట ఘటనలో ఇరు వర్గాలపై కేసులు

యడ్లపాడు, మే 28 (ఆంధ్రజ్యోతి): పర్యాటక ప్రాంతమైన చారిత్రక కొండవీడుకోటలో ఇటీవల జరిగిన సంఘటనపై ఇరువర్గాల ఫిర్యాదు మేరకు కేసులు నమోదు చేసినట్లు యడ్లపాడు ఎస్ఐ శివరామకృష్ణ తెలిపారు. గుంటూరుకు చెందిన లక్ష్మీప్రియ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అటవీశాఖకు చెందిన ఔట్‌సోర్సింగ్ సిబ్బందిపై కేసు నమోదు చేశారు. అలాగే కొండవీడుకోటలో అటవీశాఖకు చెందిన ఔట్‌సోర్సింగ్ సిబ్బంది, వాచ్‌మెన్ ఆముదాల గోపి ఇచ్చిన ఫిర్యాదు మేరకు లక్ష్మీప్రియ, ఆమె కుటుంబ సభ్యులపై కూడా కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఫిర్యాదులపై సమగ్ర దర్యాప్తు జరిపి చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

పల్నాడు వార్తలు

నరసరావుపేట ◆ వినుకొండ ◆ చిలకలూరిపేట

ఘనంగా ఎన్టీఆర్ జయంతి



ఎన్‌టీఆర్ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న కమిషనర్ ఎం.జశ్వంతరావు, మున్సిపల్ సిబ్బంది తదితరులు

నరసరావుపేట టౌన్, మే 28 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు జయంతిని పురపాలక సంఘ కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. నందమూరి తారకరామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి కమిషనర్ ఎం.జశ్వంతరావు నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కమీషనర్ ఎం.జశ్వంతరావు మాట్లాడుతూ సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ల నినాదంతో ప్రజాస్వామ్యానికి కొత్త అర్థం చెప్పిన దార్శనికుడు ఎన్‌టీఆర్ అని కొనియాడారు. కార్యక్రమంలో డీఈఈ షేక్ మహమ్మద్ రఫీ, టీపీవో ఎ.సాంబయ్య, ఆర్‌వో కే



రొంపిచర్ల మండల పరిషత్ కార్యాలయంలో ...

శ్రీనివాసరావు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

● నరసరావుపేట టౌన్, మే 28 (ఆంధ్రజ్యోతి) : టీడీపీ పల్నాడు జిల్లా కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు 102వ జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీడీపీ డాక్టర్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు హాజరై ఎన్‌టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర తెలుగురైతు అధికార ప్రతినిధి గొటిపాటి జనార్ధనబాబు, దాసరి ఉదయశ్రీ, తులసీరామ తదితరులు పాల్గొన్నారు.

● నరసరావుపేట టౌన్: పట్టణంలోని పల్నాడు రోడ్డులో ఉన్న శాఖా గ్రంథాలయంలో బుధవారం ఎన్‌టీఆర్ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఎన్‌టీఆర్ చిత్రపటానికి గ్రంథాలయ అధికారి యడ్లపాటి రాధ నివాళి అర్పించారు.

● శావల్యాపురం: ఎన్టీఆర్ జయంతిని శావల్యాపురం సెంటర్లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద టీడీపీ గ్రామ అధ్యక్షుడు నలమాటి వెంకటేష్, ఉపాధ్యక్షుడు గట్టుపల్లి వీరాంజనేయులు ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొని ఎన్టీఆర్, పరిటాల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యకర్తలకు స్వీట్లు, పులిహోర పంపిణీ చేశారు. కార్యక్రమంలో సాగునీటి సంఘం అధ్యక్షులు మారినేని కొండలరావు, టీడీపీ నేతలు పాలడుగు సత్యనారాయణ, ఏడుకొండలు, చెరుకూరి చౌదరి, కామినేని లక్ష్మీనారాయణ, చెవల వెంకటకృష్ణయ్య, కాకాని వేణుబాబు, పత్తిపాటి కోటిలింగం,



ఎన్‌టీఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న టీడీపీ డాక్టర్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు తదితరులు

చెరుకూరి బాలకృష్ణ, ఈదర సునీల్, ప్రభుహాస్సేన్ పాల్గొన్నారు.

● యడ్లపాడు: మండల కేంద్రమైన యడ్లపాడులోని పెద్దబజారు స్టేజి సెంటర్, మైదవోలు రోడ్డు పక్కనగల ఎన్టీఆర్ విగ్రహాలకు టీడీపీ నాయకులు పూల మాలలువేసి నివాళులర్పించి మిఠాయిలు పంచిపెట్టారు. తహసీల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయాలలో ఎన్టీఆర్ జయంతి కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా కార్యాలయాల సిబ్బంది, టీడీపీ నాయకులు పాల్గొన్నారు. తిమ్మాపురం గ్రామ తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ కూడలిలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించిన నాయకులు భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. జగ్గాపురం, జాలాది, కొత్తపాలెం, గుత్తావారిపాలెం, లింగారావుపాలెం, మైదవోలు గ్రామాలలోని ఎన్టీఆర్ విగ్రహాలకు నాయ



చిలకలూరిపేటలో ...

కులు పూలమాలలువేసి నివాళులర్పించారు.

● రొంపిచర్ల: మండల పరిషత్ కార్యాలయంలో ఎన్‌టీఆర్ చిత్రపటానికి ఎంపీడీవో కే మాధ్యూబాబు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రొంపిచర్ల, కొనకంచివారిపాలెం, గోగులపాడు, కర్లకుంట, అన్నవరం, అలవాల, వీరవట్నం, సంతగుడిపాడు, మునమాక తదితర గ్రామాల్లో ఎన్‌టీఆర్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నాయకులు నివాళులర్పించారు.

● నాదెండ్ల: తహసీల్దార్ ఏవీ రమణ, ఎంపీడీవో స్వరూపరాణి తదితరులు ఎన్‌టీఆర్ చిత్రపటానికి నివాళులర్పించారు. గణపవరం, సాతులూరుతో పాటు పలు గ్రామాల్లో ఎన్‌టీఆర్ విగ్రహాలకు నివాళులర్పించారు. కార్యకర్తలు కొనియాడారు. ఆయా కార్యక్రమాల్లో నాయకులు పెంటాల శేషయ్య, కాట్రు కృష్ణారావు, దారా కొండయ్య, కాట్రు శ్రీనివాసరావు, ఎం

● ప్రభుత్వ ఉత్తర్వులతో ప్రభుత్వ కార్యాలయాల్లోనూ నివాళి



యడ్లపాడు పెద్ద బజారు స్టేజి సెంటర్‌లో...

శ్రీనివాసరావు, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

● చిలకలూరిపేట: చిలకలూరిపేటలో ఎన్టీఆర్ జయంతి వేడుకలను బుధవారం పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. నరసరావుపేట రోడ్‌లో ఉన్న నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. పార్టీ శ్రేణులు ర్యాలీగా వెళ్ళి 9వ వార్డు పరిధిలోని నెహ్రూనగర్ వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కెబి రోడ్డులో ఉన్న అన్న క్యాంటీన్ లో షేక్ మస్తాన్ వలి ఆధ్వర్యంలో స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమాలలో సీనియర్ టిడిపి నాయకులు మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మన్ నెల్లూరి సదాశివరావు, డాక్టర్ ముప్పాళ్ళ హనుమంతరావు, మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

● రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కూడా ఎన్టీఆర్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని, కమిషనర్ పి శ్రీహరిబాబు, డిఈ రహీం, కౌన్సిలర్లు, సిబ్బంది పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక పండరీపురం లో ఉన్న కేజే ఆసుపత్రిలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కందిమళ్ల జయమ్మ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కరణం విజయలక్ష్మి, కందిమళ్ల నారాయణ మూర్తి కె పూర్ణచంద్రరావు కె ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

● వినుకొండ: ఎన్‌టీఆర్ 102 జయంతి సందర్భంగా పట్టణంలోని 32 వార్డు కౌన్సిలర్ లింగమూర్తి, వార్డు పార్టీ అధ్యక్షులు చిరుమామిళ్ల కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ఎన్‌టీఆర్ విగ్రహానికి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి, నిరుపేదలకు అనసదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



వినుకొండలో అన్నదానం చేస్తున్న తెలుగుదేశం పార్టీ నాయకులు

సైకోలను ఓడించిన నారా లోకేశ్ యువగళం

● టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్

నరసరావుపేట టౌన్, మే 28 (ఆంధ్రజ్యోతి): గొంతెత్తితే పీకలు కోస్తామన్న సైకోలను నారా లోకేశ్ యువగళం పాదయాత్ర ఓడించిందని టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కొమ్మాల పాటి శ్రీధర్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సైకోపాలన పోవాలనే ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నారా లోకేశ్ పెద్ద ఎత్తున పోరాటం చేశారన్నారు. నాడు రాష్ట్రంలో మాదక ద్రవ్యాలు, నాసిరకం మద్యానికి బానిసలవుతున్న యువతను యువగళం పాదయాత్రతో మేలుకొల్పాన్నారు. నారా లోకేశ్ పార్టీ బాధ్యతలు చేపడితే యువతతో పార్టీ మరింత బలపడుతుందనే విశ్వాసం కనిపిస్తోందన్నారు. నారా లోకేశ్ ఆదర్శంగా యువత పెద్దఎత్తున వీధులలోకి వచ్చి సైకోలతో యుద్ధం చేశారన్నారు. నారా చంద్రబాబు నాయుడు అనుభవం రాష్ట్రానికి ఎంత అవసరమో, నారా లోకేశ్ నాయకత్వం పార్టీకి అంతే అవసరం అన్నారు. ఎన్టీఆర్, నారా చంద్రబాబు నాయుడుల కీర్తిని నారా లోకేశ్ పటిష్ఠ పరచగలరన్నారు. కార్యకర్తల త్యాగాలు, ఆశయాలు, ఆకాంక్షలు, రాష్ట్ర యువత ఇబ్బందులు అన్నీ లోకేశ్ ప్రత్యక్షంగా చూశారన్నారు. రాష్ట్రం అభివృద్ధి, పార్టీ బలోపేతం సమాంతరంగా జరగాలంటే యువనేత నారా లోకేశ్ పార్టీ కార్యనిర్వాహక బాధ్యతలు చేపట్టాలని ఆకాంక్షిస్తున్నానన్నారు.



మహానాడులో పాల్గొన్న చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు తదితరులు

కార్యకర్తల సంక్షేమానికి

విరాళం ఇవ్వడం సంతృప్తి ఇచ్చింది

● ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు

చిలకలూరిపేట, మే 28 (ఆంధ్రజ్యోతి): కార్యకర్తల సంక్షేమం కోసం మహానాడు వేదికపై పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుకు రూ. 25లక్షలు తాను విరాళం అందించడం ఎంతో తృప్తినిచ్చిందని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కార్యకర్తల యోగక్షేమాల గురించి నిత్యం తపనపడే నాయకుడు పార్టీసారథిగా ఉండటం అందరి అదృష్టం అన్నారు. చంద్రబాబు నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, కార్యకర్తలకు కొండంత అండగా నిలుస్తున్న లోకేశ్ సేవల్ని ఈ సందర్భంగా మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానన్నారు.

జన సమీకరణ పై సమీక్ష

మహానాడు చివరిరోజున కడపలో జరిగే భారీ బహిరంగసభకు రాజంపేట నియోజకవర్గంనుంచి ప్రజలు స్వచ్ఛందంగా గ్రామ, మండల స్థాయి నుంచి తరలి వచ్చేలా అన్ని చర్యలు తీసుకోవాలని మహానాడు జన సమీకరణ కమిటీ బాధ్యతలు నిర్వహిస్తున్న స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. రాజంపేట టీడీపీ నాయకులతో పాటు ఆ నియోజకరవర్గ పార్టీ ఇన్‌చార్జ్ జగన్మోహన్‌రాజుతో కలిసి ఆయన సమావేశమై జనసమీకరణపై చర్చించి పలు సూచనలు చేశారు.



సీఎం చంద్రబాబుతో ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ, జీడీసీసీబీ ఛైర్మన్ మక్కెన

యోగా దైనందిన జీవితంలో భాగం కావాలి: జేసీ

నరసరావుపేట కల్చరల్, మే 28 (ఆంధ్రజ్యోతి): యోగా అనేది ప్రతి ఒక్కరి దైనందిన జీవితంలో భాగం కావాలని జిల్లా జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ గనోరే అన్నారు. బుధవారం ఉదయం రాష్ట్ర ప్రభుత్వ సూచనలు మేరకు పల్నాడు జిల్లాలోని ప్రముఖ శైవ క్షేత్రమైన కోటప్పకొండలో యోగాంధ్ర కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యోగాభ్యాసకులతో ఆయన మాట్లాడుతు యోగా వలన శారీరక ఆరోగ్యం, మానసిక ఆరోగ్యం కలుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ వారి వారి వసతులను బట్టి రోజు ఒక గంట వరకు యోగాభ్యాసం చేయాలన్నారు. కొండ మీద ఆలయం పరిసరాలలో పెద్ద సంఖ్యలో సాధకులు పాల్గొని యోగాను అభ్యాసం చేశారు. వారితో పాటు జేసీ. రెవెన్యూ అధికారి మురళి ఇతర జిల్లా అధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



యోగా చేస్తున్న జాయింట్ కలెక్టర్ సూరజ్ గనోరే

● యడ్లపాడు: అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని అన్ని గ్రామ సచివాలయాల్లో యోగాంధ్ర కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. యడ్లపాడు గ్రామ సచివాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీడీవో హేమలతాదేవి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ భరద్వాజ, పంచాయితీ కార్యదర్శి శశికళ, పారా మెడికల్ సిబ్బంది, చిన్నారులు పాల్గొని యోగా సాధన చేశారు.

తపాల జీవిత బీమాతో రక్షణ: వెంకటస్వామి

నరసరావుపేట టౌన్, మే 28 (ఆంధ్రజ్యోతి): భారత ప్రభుత్వ తపాలా శాఖ గ్రామీణ ప్రజలకు జీవిత బీమా రక్షణ కల్పిస్తూ ఎన్నో రకాల సేవలు అందిస్తుందని నరసరావుపేట డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ పీ వెంకటస్వామి అన్నారు. బుధవారం తపలా జీవిత బీమా పాలసీ రూ.10లక్షల పాలసీ తీసుకున్న పమిడి పద్మజ గుండెపోటుతో ఇటీవల మరణించింది. పాలసీ నామినీ పమిడి ప్రభాకరరావుకు రూ.12,20,308 చెక్కును సూపరింటెండెంట్ బుధవారం పోస్టల్ కార్యాలయంలో అందజేశారు. కార్యక్రమంలో పోస్టల్ ఇన్‌స్పెక్టర్ ఆర్ యాదగిరి , తదితరులు పాల్గొన్నారు.



బీమా చెక్కు అందజేస్తున్న పోస్టల్ సూపరింటెండెంట్ వెంకటస్వామి తదితరులు

కుక్కపల్లివారిపాలెంలో వైభవంగా విగ్రహ పునః ప్రతిష్ఠ

చిలకలూరిపేట, మే 28 (ఆంధ్రజ్యోతి): చిలకలూరిపేట మండలం కుక్కపల్లివారిపాలెంలో శ్రీ సీతారామచంద్ర స్వామివారి దేవస్థానంలో స్వామి వారి బింబపు విమాన శిఖరం, జీవ ధ్వజ పునః ప్రతిష్ఠ మహోత్సవం బుధవారం భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపారు. కార్యక్రమంలో ధర్మకర్తలతో పాటు కట్టా జవహర్ బాబు, కందిమళ్ళ శ్రీనివాస రావు, గణేషుని లక్ష్మీనారాయణ, నార్నె హనుమంతరావు, దేవరకొండ గోపి, కంతేటి హనుమంత రావు తదితరులు పాల్గొన్నారు.

మద్దతు ధర పెంపుపై రైతుల్లో హర్షాతిరేకాలు: ప్రత్తిపాటి

చిలకలూరిపేట, మే 28 (ఆంధ్రజ్యోతి): 2025-26 సీజన్‌కు సంబంధించి 14 ప్రధాన ఖరీఫ్ పంటలపై మద్దతు ధర పెంపునకు కేంద్ర కేబినెట్ బుధవారం ఆమోదముద్ర వేయడంపై మాజీ వ్యవసాయ శాఖ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు బుధవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. వరి సహా వివిధ అపరాలు, పత్తి, నూనెగింజల మద్ధతు ధరను కేంద్రం పెంచడం జరిగిందని, ఇటీవల కాలంలో పప్పుధాన్యాలు, నూనెగింజలు, తృణధాన్యాల సాగును కేంద్రప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో దేశవ్యాప్తంగా విరివిగా ప్రోత్సహిస్తోందని, ఆ దిశగానే ఆయా పంట ఉత్పత్తుల మద్దతు ధర పెంచుతూ రైతులకు శుభవార్త చెప్పిందని తెలిపారు. వరి మద్ధతు ధరను క్వింటాల్‌కు రూ.69 పెంచడంతో క్వింటాల్ ధాన్యం ధర రూ.2,369కి, కంది పప్పు మద్ధతుధర రూ.450 పెంచడంతో క్వింటాల్ కందుల ధర రూ.8వేలకు, పత్తిపై రూ.589 పెంపుతో క్వింటాల్ పత్తి ధర రూ.7121 నుంచి రూ.7521 వరకు చేరినట్లు వివరించారు. పంటల ఉత్పత్తులు అమ్ముకోవడానికి ఎదురయ్యే సమస్యల పరిష్కారంపై కూడా కేంద్రం దృష్టిపెట్టాలని, దళారుల జోక్యం, మార్కెటింగ్ సమస్యలు లేకుండా నేరుగా కేంద్రమే, రాష్ట్రం సమన్వయం, సహకారంతో రైతుల ఉత్పత్తులు కొనేలా సరైన చర్యలు చేపట్టాలన్నదే రైతుల అభిమతం అన్నారు.

పుల్లారావు జన్మదినాన్ని ఘనంగా నిర్వహించేందుకు టీడీపీ శ్రేణుల ఏర్పాట్లు

చిలకలూరిపేట, మే 28 (ఆంధ్రజ్యోతి): స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు జన్మదిన వేడుకలను గురువారం భారీఎత్తున నిర్వహించడానికి టీడీపీ శ్రేణులు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రత్తిపాటి గార్డెన్స్‌లో ఉదయం 9గంటల నుంచి ఉచిత మెగా నేత్ర వైద్య శిబిరాన్ని శంకర కంటి ఆసుపత్రి వారి సహకారంతో భారీ ఎత్తున నిర్వహించేందుకు ఏర్పాటు జరిగాయి. మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ షేక్ రఫాని ఆధ్వర్యంలో మునిసిపల్ పారిశుధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. 24వ వార్డులో పార్టీ నాయకుల ఆధ్వర్యంలో, కేక్ కటింగ్, అన్నదాన కార్యక్రమానికి ఏర్పాటు చేశారు.

31న అయ్యప్ప స్వామి ఆలయ వార్షికోత్సవం

చిలకలూరిపేట, మే28 (ఆంధ్రజ్యోతి): అయ్యప్ప స్వామి వారి దేవస్థానం స్థానిక చిన్నపసుమర్రులో ఉన్న శ్రీఅయ్యప్పస్వామి వారి దేవస్థానం 16వ వార్షికోత్సవం ఈ నెల 31వ తేదీన నిర్వహించనున్నట్లు దేవాలయ కమిటీ అధ్యక్షులు వెలంపల్లి రవిశంకర్, ప్రధాన కార్యదర్శి పోలూరి పాండురంగారావు బుధవారం తెలిపారు. కార్యక్రమాలు దేవాలయ ప్రధానార్చకులు శనగవరపు ఉదయ్ కిరణ్ శాస్త్రి, అర్చకులు వింజనంపాటి సాయిశర్మ, శేషాచార్యులు, లక్ష్మణ్ కుమార్ లచే నిర్వహించనున్నట్లు చెప్పారు.

చంద్రబాబుకు జీవీ అభినందనలు

వినుకొండ, మే 28 (ఆంధ్రజ్యోతి): కడప గడపలో జరుగుతున్న చారిత్రక మహానాడు కార్యక్రమం 2వ రోజున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పార్టీ జాతీయ్య అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా మరోసారి ఎన్నికైనందుకు చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు అభినందనలు తెలిపారు. 1995 నుంచీ 30 ఏళ్లుగా పార్టీ అధ్యక్షుడిగా అసమాన నాయకత్వంతో తెలుగుదేశం పార్టీని దేశంలోనే అగ్రగామి రాజకీయ శక్తిగా తీర్చిదిద్దిన చంద్రబాబు నాయకత్వం అని తరసాధ్యం అన్నారు. విజనరీ ఆలోచనలు, రాష్ట్రాభివృద్ధికి చేస్తున్న కృషి యావత్ తెలుగుజాతికి స్ఫూర్తిదాయకం అన్నారు.

రోడ్డు ప్రమాదంలో నలుగురికి గాయాలు

ఈపూరు, మే 28 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో నలుగురు గాయపడిన సంఘటన మండలంలోని కూచినపల్లి సమీపంలో అమ్మవారి గుడి వద్ద బుధవారం జరిగింది. గురజాలకు చెందిన వేముల దుర్గాప్రసాదు, నాగార్జున, అజయ్‌కుమార్‌లు మోటార్ బైక్‌పై వినుకొండ నుంచి కారంపూడి వైపు వెళ్తున్నారు. కూచినపల్లికి చెందిన చొప్పరపు వెంకటేశ్వర్లు చేపల వేటకు టీవీఎస్ బైక్‌పై వెళ్తున్నాడు. అమ్మవారి గుడి వద్ద వెంకటేశ్వర్లు బైక్‌ను దుర్గాప్రసాదు బైక్ ఢీకొట్టడంతో వెంకటేశ్వర్లు రోడ్డుపై పడ్డాడు. ప్రమాదంలో దుర్గాప్రసాదుకు, వెంకటేశ్వర్లుకు తీవ్ర గాయాలయ్యాయి. నాగార్జున, అజయ్‌కుమార్‌లకు స్వల్పగాయాలయ్యాయి. క్షతగాత్రులను ఈపూరు ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స చేశారు. మెరుగైన వైద్యం కోసం నర్సరావుపేట తీసుకువెళ్ళారు.

ఘనంగా పోలేరమ్మ, పోతురాజుల విగ్రహ ప్రతిష్ఠ

ఈపూరు, మే 28 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఊడిజర్లలో పోలేరమ్మ, పోతురాజుల విగ్రహ ప్రతిష్ఠ బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ప్రతిష్ఠా కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు సతీమణి లీలావతి, మాజీ ఎంపీ మోదుగుల వేణుగోపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడులు పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా అన్నదానం జరిగింది.

చీటింగ్ కేసులో నిందితుడి అరెస్టు

నరసరావుపేట లీగల్, మే 28 (ఆంధ్రజ్యోతి): చీటింగ్ కేసులో నిందితుడైన పట్టణంలోని సాంబశివరావుపేటకు చెందిన వెన్నపూస జోసఫ్‌రెడ్డిని బుధవారం అరెస్టు చేసినట్లు రెండో పట్టణ సీఐ ఎం.హైమారావు తెలిపారు. జోసెఫ్‌రెడ్డి రియల్ ఎస్టేట్ వ్యాపారంలో తన భాగస్వాములను మోసగించినట్లు భాగస్వాములలో ఒకరైన పట్టణంలోని వెంగళరెడ్డి కాలనీకి చెందిన సయ్యద్ ఉస్మాన్ జోసెఫ్‌తో పాటు మరికొందరిపై ఫిర్యాదుచేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు ప్రాథమిక దర్యాప్తు అనంతరం బుధవారం జోసఫ్‌రెడ్డిని అరెస్టు చేసినట్లు తెలిపారు. జోసఫ్ రెడ్డిపై ఇదేవిధమైన మరో నాలుగు కేసులు పెండింగ్‌లో ఉన్నట్లు సీఐ తెలిపారు. నిందితుడిని కోర్టులో ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు.

ఏడు నెలల గర్భిణికి అరుదైన శస్త్రచికిత్స

నరసరావుపేట లీగల్, మే 28 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కాకాని గ్రామానికి చెందిన 26 సంవత్సరాల శ్రీదివ్య అనే ఏడు నెలల గర్భిణి కామెర్లతో ఇబ్బంది పడుతూ పట్టణంలోని శకుంతల వైద్యశాలకు రాగా అరుదైన శస్త్ర చికిత్స నిర్వహించి అనారోగ్యాన్ని నయం చేసినట్లు వైద్యశాల నిర్వాహకులు డాక్టర్ శ్రీనివాస్ బుధవారం తెలిపారు. పసరు నాళంలోకి రాళ్లు జారిన కారణంగా దివ్య బాధపడుతున్నట్లు గమనించి ఎండోస్కోపీతో ఎటువంటి కుట్టు, కోత, రేడియేషన్ లేకుండా శస్త్రచికిత్సను నిర్వహించినట్లు తెలిపారు.

వైద్య శాలలోనే ప్రసవాలు జరిగేలా చూడాలి: డీఎంహెచ్‌వో రవి

నూజెండ్ల, మే 28 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ వైద్యశాలలోనే ప్రసవాలు జరిగేలా చూడాలని డీఎం అండ్ హెచ్‌వో డాక్టర్ రవి అన్నారు. స్థానిక పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేశారు. నూతనంగా నిర్మించిన భవనాన్ని పరిశీలించి త్వరలో వినియోగంలోకి తీసుకు రానున్న తెలిపారు. ఆపరేషన్ థియేటర్, ఫార్మసీ, వైద్యశాలలోని రికార్డులను పరిశీలించి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మాలకొండయ్య, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.